సాక్షి 24|7

పశ్చిమగోదావరి

ఆదివారం 13-8-2017

- పారిశుద్ధ్యం ప్రైవేటీకరణ వైపు సర్కారు అడుగులు
- 279 జీఓ విడుదలతో కార్మికుల్లో ఆందోళన
- ఉద్యోగ భద్రత కల్పించాలంటూ వేడుకోలు
- కనీస వేతనాలందక... చాలీచాలని జీతాలతో అవస్థలు



తొలి కోడి కూయకముందే..

చేత చీపురు పట్టి
వీధులలో అడుగుపెట్టి
చెత్తనంతా పోగుచేసి
యార్డులో డంప్ చేసి
మురికి రోడ్ల రూపు మార్చి
ముస్తాబు చేసేటి..
పారిశుద్ధ్య కార్మికులారా
వందనాలు..!

కొవ్వూరు :

జిల్లా వ్యాప్తంగా పురపాలక సంఘాల్లో రోజూ జనం వాడిపడేసే చెత్త సుమారు ఆరు వందల టన్నులు. ఇదంతా సేకరించడం, చెత్త కుప్పలను ఎత్తి డంపింగ్ యార్డుకి తరలించడం నిత్యం పెద్ద పని. దారిన పోతుంటే రోడ్డు పక్కన ఉండే చెత్తకుప్పలు

మిగతా 2వ పేజీలో ▶

వణుకుతున్న మన్యం

- వైరల్ జ్వరాలతో విలవిల
- 12 రోజుల్లో 2000 కేసులు

2లో

నర్సరీల బాగోతం

- వేలల్లో మొక్కలు
- లక్షల్లో లెక్కలు

11లో

చినవెంకన్న క్షేత్రం.. భక్తజనసంద్రం

ద్వారకా తిరుమల చిన్న తిరుపతి క్షేత్రం.. శనివారం భక్తజన సంద్రంగా మారింది. శ్రావణమాస పర్వదినాలను పురస్కరించుకుని వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. చినవెంకన్న సాక్షిగా మూడుముళ్ల బంధంతో పలు జంటలు శనివారం ఒక్కటయ్యాయి.

16లో



తొలికోడి కూయక ముందే..

మొదటి పేజీ తరువాయి

కంపు కొడుతుంటే మనం ముక్కు మూసుకుంటాం. కానీ దుర్గంధాన్ని భరిస్తూ వందల టన్నుల చెత్తను క్లీన్ చేస్తున్న పారిశుధ్య కార్మికుల కష్టాన్ని మనం పట్టించుకోం. కర్తవ్య బలమే వారిని ముందుకు నడుపుతోంది. తొలి కోడి కూయక ముందే మున్సిపల్ కార్మికులు పనుల్లోకి ఉపక్రమిస్తారు. చెత్త చెదారంతో నిండిన రోడ్లు, వీధులను శుభ్రం చేయడం, దుర్గంధ భరితమైన డ్రెయిన్లు సరిగా పారుదల ఉండేలా చేయడం వాటిలోని పూడికను తొలగిస్తారు. చెత్త తొలగింపు పనుల్లో తమ ఆరోగ్యాలను సైతం పణంగా పెడతారు. జనం నిద్రలేచి రోడ్లపైకి వచ్చే సమయానికే రోడ్లన్నీ అద్దంగా తీర్చుదిద్దుతారు. వీఐపీలు ఎవరైనా పట్టణాలకు వస్తే రోడ్లకు ఇరువైపులా బ్లీచింగ్, ముగ్గు చల్లి తొలిస్వాగతానికి వీరే బాటలు వేస్తారు. ఇంతటి శ్రమ చేస్తున్నా కార్మికులు మాత్రం చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎనిమిది పురపాలక సంఘాలు, ఏలూరు నగరపాలక సంస్థలో సుమారు 2,046 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో 70 శాతం మంది కాంట్రాక్టు కార్మికులే. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నపుడు 2009 సెప్టెంబర్ నుంచి అందరు ఉద్యోగుల మాదిరిగానే మునిసిపాలిటీ ఉద్యోగులకు 010 పద్దు కింద జీతాలు అందించే ఏర్పాటు చేశారు. అంతకు ముందు పురపాలక సంఘాల్లో నిధులు ఉన్నప్పుడే జీతాలకు సర్దుబాటు అయ్యేవి. ఇప్పుడు కాంట్రాక్టు కార్మికులు బతుకులు భారంగా వెళ్లదీస్తుంటే చంద్రబాబు ప్రభుత్వం 279 జీఓతో మరింత కుంగదీస్తున్నది. కార్మిక చట్టాలు సక్రమంగా అమలు కాకపోవడం, ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాలు అందక పోవడంతో పారిశుధ్య కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.



నిడదవోలు పట్టణంలో చెత్తతొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

279 జీఓపై విమర్శలు

పురపాలక సంఘాల్లో ఈ జీఓ అమలు ద్వారా పారిశుధ్యాన్ని ప్రైవేటు ఏజెన్సీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రూ.11వేలుగా జీతం నిర్ణయించినప్పటికీ పీఎఫ్, ఈఎస్ఐ, ఇతర కటింగ్‌లు అన్నీ పోను చేతికి రూ. 9వేలు నుంచి రూ.9,500 జీతం అందుతుంది. ఇక మీదట 279 జీఓ ప్రకారం ప్రైవేటు ఏజన్సీలు మునిసిపాలిటీల్లో ప్రవేశిస్తే ఎంత మందిని ఉంచుతారో, ఎంత మందిని కొనసాగిస్తారో అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ జీఓతో కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అందని రాయితీలు:

ఏటా పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులకు రెండు జతల యూనిఫాం, చెప్పులు, సబ్బులు, గ్లౌజులు, కొబ్బరి నూనె వంటివి అందించాలి. ఇంత వరకు జిల్లాలో ఎక్కడా అందలేదు. ముందు సంవత్సరంలో ఇవ్వాల్సినవి ఈ ఏడాదిలో సమకూర్చుతున్నారు.

వారంతపు సెలవులు, ఏడాదికి ఇచ్చే 15 సెలవులు, మెటర్నటీ లీవులు సక్రమంగా అమలు కావడం లేదు. కొన్ని చోట్ల స్థానిక పరిస్థితుల కారణంగా అమలు చేస్తున్నారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి పీఎఫ్, ఈఎస్ఐ బ్యాలెన్స్ షీట్‌లను కార్మికులకు ఇవ్వాలి. తద్వారా కార్మికులకు ఎంత జమవుతోందన్న విషయం తెలుస్తుంది. ఈ ప్రక్రియ సక్రమంగా సాగడం లేదు. దీంతో ఈఎస్ఐ వైద్య సేవలు పొందే సమయంలోను, ఏదైనా ప్రమాదం సంభవించిన సమయంలో పరిహారం పొందే విషయంలో కార్మికులు ఇబ్బందులను చవిచూస్తున్నారు. నెలవారీగా పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయించాలని డీఎంఏ స్పష్టమైన ఆదేశాలున్నా ఆచరణకు నోచుకోవడం లేదు. రెగ్యులర్ కార్మికులకు మాత్రం పురపాలక సంఘం ద్వారా ఈఏడాది ఇవ్వాల్సినవి మరుసటి ఏడాదిలోనైనా సమకూర్చుతున్నారు. కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు ఇవన్నీ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఎక్కడా అమలుకి నోచుకోవడం లేదు.

రోగాల పాలవుతున్నాం



మాస్కులు, చెప్పులు, రక్షణ కవచాలు లేకుండానే చెత్త సేకరణకు వెళుతున్నాం. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఎంతో మంది పారిశుధ్య కార్మికులం రోగాల పాలవుతున్నాం.ఏటా వీటిని అందించడానికి కాలయాపన చేస్తున్నారు. పట్టణంలో ఎక్కడ చెత్త ఉన్నా ఊరుకోరు. మాకు రావాల్సిన సౌకర్యాలు అందించడం పట్ల శ్రద్ధ చూపరు.

– బయ్యే మునీశ్వరరావు,
పారిశుధ్య కార్మికుడు, నిడదవోలు


కాంట్రాక్టు విధానం రద్దు చేయాలి



ఇప్పటికే అరకొర జీతాలతో పనిచేస్తున్నాం. మా బతుకులతో ఆడుకునేందుకు ప్రభుత్వం 279 జీఓ జారీ చేసింది. ఈ జీఓ వలన రాష్ట్ర వ్యాప్తంగా ఒకే టెండర్ విధానం అమలు చేస్తారంటున్నారు. తద్వారా కాంట్రాక్టర్ ఎక్కడుంటారో కార్మికులకు తెలియని పరిస్థితి ఉంటుంది. ఏదైనా సమస్య వస్తే ఎవరి చెప్పుకోవాలో అర్థం కాక ఇబ్బందులు పడాలి.

– రెల్లి రాము,
పారిశుధ్య కార్మికుడు, భీమవరం

సమస్యలపై దశల వారీ పోరాటం



కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి. పారిశుధ్యాన్ని ప్రైవేటు ఏజన్సీలకు అప్పగించాలన్న ప్రయత్నంలో భాగంగా జారీ చేసిన 279 జీఓను రద్దు చేయాలి. ప్రభుత్వం ఈ జీఓలో భాగంగా పిలిచిన టెండర్ల విధానం రద్దు చేయాలి. ఈనెల 22న 279 జీవోను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

– బి.సోమయ్య, మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి

కనీస వేతనాలు అమలు చేయాలి



చాలీచాలని వేతనాలతో పారిశుధ్య కార్మికులం ఇబ్బందులను చవిచూస్తున్నాం. కుటుంబాల పోషణ భారంగా మారుతోంది. ఏళ్ల తరబడి ఇదే వృత్తిని నమ్ముకుని బతుకుతున్నాం. పారిశుధ్య కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలి. కనీస వేతనాలు అమలు చేయాలి. సీనియారిటీ ప్రకారం కార్మికులను రెగ్యులర్ చేయాలి.

– రాజాన.అప్పారావు,
పారిశుధ్య కార్మికుడు, కొవ్వూరు



సినీనటుడు సునీల్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందచేస్తున్న ఆలయ చైర్మన్ వెంకటగణపతిరాజు

కాళ్లకూరు వెంకన్న సేవలో
సినీనటుడు సునీల్

కాళ్ల : కాళ్లకూరు గ్రామంలో వేంచేసియున్న స్వయంభూః శ్రీవెంకటేశ్వరస్వామి వారిని సినీనటుడు సునీల్ శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ చైర్మన్ అడ్డాల వెంకట గణపతిరాజు, సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

17 నుంచి ఏపీయుడబ్ల్యూజే
వజ్రోత్సవ వేడుకలు

పెంటపాడు : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్ల్యూజే) 60వ వార్షిక వేడుకలను సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి ఘనంగా నిర్వహించాలని తాడేపల్లిగూడెం జర్నలిస్ట్ అసోసియేషన్ ఏరియా ప్రెస్‌క్లబ్ తీర్మానించింది. ఈ సందర్భంగా గూడెంలోని ప్రథమ్ కంప్యూటర్ శిక్షణా కేంద్రంలో శనివారం గూడెం ప్రెస్‌క్లబ్ సమావేశం అధ్యక్షులు యడ్లపల్లి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథి సంఘ రాష్ట్ర పూర్వాధ్యక్షులు సోమసుందర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా జర్నలిస్టుల హక్కుల కోసం, వారి భద్రత కోసం, సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ ఆగస్టు 17వ తేదీ ఉదయం 8 గంటలకు గూడెం గాంధీ మండపం వద్ద వేడుకలు ఆరంభమవుతాయన్నారు.

వణుకుతున్న మన్యం

పోలవరం:

వైరల్ జ్వరాలతో మన్యం ప్రజలు వణుకుతున్నారు. జ్వరాల బారిన పడే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఏజన్సీలోని రెండు ప్రధాన ఆసుపత్రులకు, 14 పీహెచ్‌సీలకు వచ్చే జ్వరపీడితులు వస్తూనే ఉన్నారు. వైరల్ జ్వరాలతోపాటు మలేరియా కేసులు కూడా నమోదవుతున్నాయి. ఇవేకాకుండా జలుబు, దగ్గుతో బాధపడుతూ వైద్యశాలల్లో చేరుతున్నారు. అనేకమంది రోగులు ప్రైవేటు వైద్యశాలలను, మెడికల్ ప్రాక్టీషనర్లను ఆశ్రయిస్తున్నారు. పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని గిరిజనులు ఎక్కువగా జ్వరాలతో బాధపడుతున్నారు. ఈ నెలలో ఇప్పటి వరకు జ్వరాలతో బాధపడుతూ ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చిన వారి సంఖ్య దాదాపు రెండు వేలకు చేరింది. పోలవరం, బుట్టాయగూడెం ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రతిరోజూ 18 నుంచి 20 కేసుల వరకు నమోదవుతున్నాయి. అలాగే ఒక్కో పీహెచ్‌సీలోనూ 7 నుంచి 10 కేసుల వరకు నమోదవుతున్నాయి. రెండు ప్రధాన వైద్యశాలల్లో ఈనెలలో ఇప్పటి వరకు 440 జ్వరాల కేసులు నమోదయ్యాయి. అలాగే 14 పీహెచ్‌సీలలో 1544 కేసులు నమోదయ్యాయి. ఈ జ్వరాల కేసులతో పాటు ప్రతి ఆసుపత్రిలోనూ దాదాపు పది వరకు మలేరియా కేసులు నమోదవుతున్నాయి. ఇవి కాకుండా ప్రైవేట్ ఆసుపత్రులను, మెడికల్ ప్రాక్టీషనర్లను ఎక్కువమంది గిరిజనులు చికిత్స కోసం ఆశ్రయిస్తున్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా ఈ వైరల్ జ్వరాలు వస్తున్నాయని వైద్యాధికారులు చెబుతున్నారు. పోలవరం మండలంలోని తానాలకుంట, బక్కబంగార్లగూడెం, కొమ్ముగూడెం, శివగిరి, పైడాకులమామిడి, గాజులగొంది, తల్లవరం, ఎర్రవరం గ్రామాల్లో జ్వర పీడితులు ఉన్నారు. జీలుగుమిల్లి మండలంలో దాట్లవారిగూడెం, చంద్రన్నకాలనీ, దర్భగూడెం గ్రామాలతో పాటు కుక్కునూరు, వేలేరుపాడు, బుట్టాయగూడెం మండలాల్లోని పలు గ్రామాల్లో జ్వరపీడితులు ఉన్నారు.



వైరల్ జ్వరాలతో పోలవరం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులు

మెడికల్ క్యాంపులు పెడతాం...

ఏజన్సీ ప్రాంతంలో జ్వరాలు పెరుగుతున్నందున ప్రతి శనివారం ఒక ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. నార్మల్ జ్వరాలు మాత్రమే పెరుగుతున్నాయి. అన్ని ఆసుపత్రుల్లో మందులు సిద్ధంగా ఉన్నాయి. మలేరియా స్ప్రేయింగ్ కూడా చేస్తున్నాం. జ్వరాలు వచ్చిన వారిని వెంటనే వైద్యశాలలకు తీసుకు వెళ్లాల్సిందిగా ఏఎన్ఎంలను ఆదేశించాం.

– ఎంవి.రాథోడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ, కేఆర్‌పురం.

తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు

- ముగ్గురు నిందితులు అరెస్ట్
- 23 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం

ఏలూరు (సెంట్రల్):

వ్యసనాలకు బానిసై తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను ఏలూరు త్రీటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 23 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏలూరు డీఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు వివరాలు వెల్లడించారు. స్థానిక పాములదిబ్బ ప్రాంతానికి చెందిన ముంగి దుర్గాప్రసాద్ అనే వ్యక్తి చిన్ననాటి నుంచి చిన్నపాటి చోరీలు చేస్తుండేవాడు. కొన్ని కేసుల్లో జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చాడు. అయితే జైలు నుంచి వచ్చిన తర్వాత చోరీల తీరు మార్చాడు. అప్పటివరకు ఇనుప ముక్కలను దొంగిలించే దుర్గాప్రసాద్ తన ఇంటి సమీపంలో ఉండే ముంగి శ్రీను, దాసరి పెద్దిరాజుతో కలిసి జట్టుగా తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు మొదలుపెట్టాడు. ఇలా ఏలూరు రూరల్ స్టేషన్ పరిధిలోని శివకామాక్షి కాలనీ, వినాయకనగర్, టూటౌన్ స్టేషన్ పరిధిలోని తంగెళ్లమూడి, ఆర్‌ఆర్ పేటలోని వాసావారి వీధి, త్రీటౌన్ పరిధిలోని దొండపాడు ప్రాంతాల్లోని తాళాలు వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. దీంతో పాటు శ్రీరామ్‌నగర్ 12వ రోడ్డులోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం తాళాలు పగులకొట్టి రాగి తీగలు దొంగిలించారు. మొత్తం 7 కేసుల్లో వీరు నిందితులని, వారిని అరెస్ట్ చేసి 23 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ చూపిన టౌన్ సీఐ ఎన్.రాజశేఖర్, ఎస్సైలు ఎ.పైడిబాబు, కె.రామారావు, సిబ్బంది దిలీప్, రఫీ, బాజీ, నాగరాజును అభినందించారు.






వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు, వెనుక నిందితులు, స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

పాత నేరస్తులపై నిఘా

రౌడీషీటర్లు, పాత నేరాస్తులపై ప్రత్యేకంగా నిఘా పెట్టామని డీఎస్పీ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఇటీవల తాళాలు వేసిన ఇళ్లలోనే చోరీలు జరుగుతున్నాయని, ఎవరైనా ఇంటికి తాళం వేసి పొరుగూరికి వెళ్లేముందుకు తప్పక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. లాక్ట్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్ ద్వారా చోరీలను అరికట్టే వీలుంటుందన్నారు.

తీరానికి డాల్ఫిన్ కళేబరం



మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌కు కొట్టుకువచ్చిన డాల్ఫిన్

మొగల్తూరు: మొగల్తూరు మండలంలోని పేరుపాలెం కనకదుర్గా బీచ్‌కు డాల్ఫిన్ కళేబరం కొట్టుకువచ్చింది. తీరానికి కొట్టుకువచ్చి రెండు రోజులై ఉంటుందని, సుమారు 50 కిలోల బరువుగల డాల్ఫిన్ శరీరంపై అక్కడక్కడా చిన్నపాటి గాయాలు ఉండటంతో సముద్రంలో బలమైన తాకిడికి గురై ఉంటుందని మత్స్యకారులు అంటున్నారు.

మోటార్ సైక్లిస్ట్ దుర్మరణం



తాళ్లపూడి మండలం గజ్జరంలో ఘటనా స్థలిలో రాజేష్ మృతదేహం

తాళ్లపూడి: తాళ్లపూడి మండలం గజ్జరంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైక్లిస్ట్ దుర్మరణం పాలయ్యాడు. స్థానికులు, తాళ్లపూడి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. గజ్జరం గ్రామానికి చెందిన బిక్కిన రాజేష్ (38) ప్రైవేట్ ఉద్యోగి. తాళ్లపూడి నుంచి మోటార్ సైకిల్‌పై వెళుతుండగా పైడిమెట్ట వెళ్లే రోడ్డులో లారీ వేగంగా వచ్చి ఢీకొట్టగా తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. తాళ్లపూడి పోలీసులు ఘటనా స్థలంలో వివరాలు సేకరించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నాడు. ఎస్సై అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో హెచ్‌సీ మోహనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఔరంగాబాద్ ర్యాంపు మూసివేత

- అధిక ధరకు ఇసుక విక్రయిస్తున్నట్టు ఫిర్యాదులు
- ర్యాంపును పరిశీలించిన ఆర్డీఓ శ్రీనివాసరావు
- తాత్కాలికంగా ర్యాంపు మూసివేస్తున్నట్టు ప్రకటన

కొవ్వూరు:

కొవ్వూరు మండలం ఔరంగాబాద్ ర్యాంపులో అధిక ధరలకు ఇసుక విక్రయాలు సాగిస్తున్నట్టు అందిన ఫిర్యాదుల మేరకు ర్యాంపును తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు ఆర్డీఓ బి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయనకు ఫోన్ ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు అధికారులతో కలిసి ర్యాంపును సందర్శించారు. ఆ సమయంలో కాపవరం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కంఠంశెట్టి ఉమామహేశ్వరరావు మూడు యూనిట్లు ఇసుక రూ.4,200 తీసుకున్నట్టు ఫిర్యాదు చేశారన్నారు. వాస్తవంగా ర్యాంపులో యూనిట్ ఇసుక లోడింగ్‌తో కలిపి రూ.800గా స్టాండ్ మైనింగ్ కమిటీ ధర నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఈ లెక్కన ఉమామహేశ్వరరావుకి యూనిట్ రూ.1,400 చొప్పున విక్రయించినట్టు గుర్తించారు. తూర్పుగోదావరి జిల్లా కొంతమూరుకు చెందిన కందికట్ల శ్రీను అనే లారీ డ్రైవర్‌కి యూనిట్ రూ.1,000 చొప్పున విక్రయిస్తున్నట్టు ఫిర్యాదు చేశారన్నారు. వీరి నుంచి రాతపూర్వకంగా వాంగ్మూలం తీసుకోవాలని పోలీసులకు ఆర్డీఓ శ్రీనివాసరావు ఆదేశించారు. రాజమహేంద్రవరానికి చెందిన క్లాస్–వన్ కాంట్రాక్టర్ సైతం అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నట్టు ఫోన్‌లో ఫిర్యాదు చేశారని ఆర్డీఓ చెప్పారు. ఈ మేరకు ర్యాంపును మూసివేస్తున్నట్టు ప్రకటించారు. ర్యాంపు ప్రవేశ ద్వారం వద్ద వాహనాలు వెళ్లకుండా గాడిని తవ్వించాలని తహసీల్దార్ కె.విజయ్‌కుమార్‌ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, ఎస్సై జె.సతీష్, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇసుక ర్యాంపు నిర్వాహకులపై కేసు నమోదు చేయనున్నట్టు ఎస్సై చెప్పారు.



కొవ్వూరు మండలం ఔరంగాబాద్ ఇసుక ర్యాంపును పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసరావు

రెండు తుపాకులు స్వాధీనం

ఐదుగురు అరెస్ట్

టి.నరసాపురం: నాటు తుపాకీతో పందిని కాల్చిచంపడంతోపాటు ఎటువంటి లైసెన్సు లేకుండా తుపాకులు కలిగి ఉన్న నేరంపై ఐదుగురు వ్యక్తులను ఎస్సై కె.నాగేంద్రప్రసాద్ శనివారం అరెస్టు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పాయం రవికిరణ్ అనే వ్యక్తి నాటు తుపాకీతో స్థానిక వాగువద్ద తనకు చెందిన పందిని కాల్చి చంపినట్టు చింతలపూడి మండలం పోతునూరుకు చెందిన చేకు వెంకటేశ్వరరావు శుక్రవారం టి.నరసాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మండలంలోని కన్నప్పగూడానికి చెందిన పాయం రవికిరణ్, బొచ్చిలేటిగూడానికి చెందిన కొరసా రామచంద్రరావు, కొరసా రవీంద్ర, కట్టం నక్షత్రం, మెట్టగూడానికి చెందిన చిన్ని రాంబాబు (ఏసు)ను అరెస్టు చేశారు. వీరి నుంచి లైసెన్సు లేని రెండు నాటు తుపాకులను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై చెప్పారు.

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

భీమవరం అర్బన్ : గ్రామ పెద్దలు మందలించడంతో మనస్తాపం చెందిన యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దొంగపిండి గ్రామంలో చోటుచేసుకుంది. భీమవరం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొల్లు శ్రీ ఉపేంద్ర (21), కొల్లు జగన్నాథరావు స్నేహితులు. ఈనెల 10న శ్రీ ఉపేంద్రను సర్పంచ్ సమక్షంలో గ్రామ పెద్దలు రేవు లక్ష్మీనారాయణ, రేవు పాండురంగారావు, కొల్లాటి గోవిందస్వామి, రేవు హరేరామ్, రేవు స్వామి తిట్టడంతో మనస్తాపం చెందాడు. శుక్రవారం గూట్లపాడు రేవులో పురుగు మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఆస్పత్రికి తరలించే లోపే చనిపోయాడని తండ్రి ఉమామహేశ్వరరావు ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై శ్రీరామచంద్రరావు తెలిపారు.

పెళ్లికారు ఢీకొని పరలోకాలకు..



పిల్లి వెంకటేశ్వరరావు మృతదేహం



పంటకాలువలోకి దూసుకెళ్లిన పెళ్లి కారు

పెనుగొండ: పెనుగొండ శివారు మార్కెటింగ్ యార్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. శనివారం ఇరగవరం మండలం అయినపర్రుకు చెందిన పిల్లి వెంకటేశ్వరరావు (50) పొలం పనులు ముగించుకొని మోటారుసైకిల్‌పై వెళుతుండగా సిద్ధాంతం నుంచి భీమవరం వైపు వెళుతున్న పెళ్లి కారు ఢీకొట్టింది. దీంతో వెంకటేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందారు. అదుపుతప్పిన పెళ్లి కారు రోడ్డు పక్కనే ఉన్న పంట కాలువలోకి దూసుకువెళ్లింది. వాహనంలో ఉన్న పెళ్లి వారు మరో వాహనంలో వెళ్లినట్టు తెలిసింది. ఈ మేరకు పెనుగొండ ఎస్సై బీవై కిరణ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణం మీదకు తెచ్చిన క్రికెట్

బాలుడికి విద్యుదాఘాతం.. తీవ్రగాయాలు




కాలిన గాయాలతో అంబు

జంగారెడ్డిగూడెం: క్రికెట్ ఆడుతూ విద్యుదాఘాతానికి గురికావడంతో బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన జంగారెడ్డిగూడెంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. పట్టణంలోని జగ్జీవన్‌నగర్ కాలనీకి చెందిన పాల అంబు అనే బాలుడు స్నేహితులతో కలిసి శనివారం తన ఇంటికి సమీపంలో క్రికెట్ ఆడుకుంటున్నాడు. ఈ సమయంలో బాల్ సమీపంలోని గోడ దాటి వెళ్లింది. దీంతో బాల్ కోసం అంబు గోడ ఎక్కాడు. ఈ సమయంలో ప్రమాదవశాత్తు గోడపై ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై శరీరమంతా కాలిన గాయాలయ్యాయి. బాలుడిని స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.



మిథునం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

జాతీయ జెండా ఇలా ఎగురవేద్దాం..

నిడమర్రు :

భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం జరగనున్నాయి. దీంతో గ్రామ గ్రామాన సన్నాహక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి, ప్రజలంతా జెండా అవిష్కరణ వేడుకల్లో పాలు పంచుకునేందుకు తహతహలాడుతున్నారు. ఎక్కడ చూసినా ఆరోజు దేశభక్తి ఉవ్వెత్తున ఎగిసిపడుతుంది. వేడుకలకు రెండు రోజులే ఉండటంతో ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థల్లో, కార్యాలయాల్లో ఏర్పాట్లు ఊపందుకున్నాయి. అయితే కొద్దిపాటి అజాగ్రత్తలతో ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ వేడుకల సమయంలో ఎక్కడో ఓచోట అపశ్రుతులు చోటు చేసుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ నేపథ్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై తెలుసుకుందాం,..



జాతీయ పతాకానికి నియమావళి మార్పు ఇలా..

జాతీయ పతాక నియమావళి అనేది భారత జాతీయపతాక వాడకాన్ని నిర్దేశించే చట్టాల సమాహారం. భారత ప్రమాణాల సమితి (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) జాతీయ పతాకం ఉత్పత్తి తగు నిర్దేశకాల ప్రకారమే జరిగేటట్లు పర్యవేక్షిస్తుంది. ఈ నియమావళిని ఉల్లంఘిస్తే కఠినమైన శిక్ష తప్పదు. 1950, 1971లలో రూపొందించిన చట్టాల్లోని అంశాలను కలిపి 2002లో నూతన నియమావళిని రూపొందించారు. 2002 ముందు జాతీయ సెలవు దినాల్లో తప్ప మిగతా రోజుల్లో జాతీయ పతాకాన్ని ప్రజలు ఎగరవేయడానికి అనుమతించేవారు కాదు. ఢిల్లీకి చెందిన పారిశ్రామిక వేత్త నవీన్ జిందాల్ కేసు విషయంలో సుప్రీం కోర్టు అదేశాల మేరకు ప్రభుత్వం కొన్ని సవరణలు చేసింది. మార్పు చెయ్యబడిన నియమావళి 2002 జనవరి 26న అమల్లోకి వచ్చింది. జాతీయ పతాక నియమావళి చట్టం కానప్పటికి, ఈ నియమావళిలోని నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సుప్రీం కోర్టు తీర్పు వెలడించింది.

జాతీయ జెండా ఆవిష్కరణ నిబంధనలు

- జాతీయ జెండా 3 రంగులు సమాన వెడల్పు గల పట్టీలుగా ఉండాలి. పై పట్టీ కాషాయ వర్ణం, మధ్యలో తెలుపు, దిగువన ముదురు ఆకుపచ్చ పట్టీలతో ఉండాలి.
- జెండా పరిమాణం.. అంటే పొడవు వెడల్పుల నిష్పత్తి 3:2 గా ఉండాలి.
- 24 చువ్వలు గల నావికా నీలం రంగు గల అశోక చక్రం తెలుపు పట్టీ మధ్యలో ఉండాలి.
- భారత జాతీయ పతాకాన్ని ఖాదీ, చేనేత వస్త్రాలతో మాత్రమే తయారు చేయాలి. ముడి పదార్థాలుగా నూలు, పత్తి, ఉన్ని వాడవచ్చు.
- ఇతర వాటితో తయారు చేస్తే జరిమానాతో పాటు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.
- జెండా ఎగురవేసినపుడు కాషాయ వర్ణంపైకి వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వాతావరణ పరిస్థితులతో నిమిత్తం లేకుండా సూర్యోదయమప్పుడు పతాకం ఎగుర వేసి, సూర్యాస్తమయనప్పుడు దించి వెయ్యాలి.
- జెండాను వేదికలపై నుంచి, భవనాల కప్పు, పిట్టగోడలపై నుంచి వేలాడదీయరాదు.
- ఏదైనా సమావేశ స్థానంలో జెండా ప్రదర్శింపదలచుకుంటే ప్రసంగకర్తకు కుడివైపు జెండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- జాతీయ జెండాకు సమానంగా గానీ ఇంకా ఎత్తులోగానీ ఏ ఇతర జెండా ఎగురకూడదు.
- జాతీయ జెండా ఊరేగింపులోగానీ, కవాతులోగానీ ఇతర జెండాలతో కలసి తీసుకు వెళ్లేటప్పుడు వాటికి ముందు మధ్యలోగానీ, కుడివైపు గానీ ఉండేలా చూసుకోవాలి.
- జెండా ఎగురవేసేటప్పుడు,, దించే సమయంలో వ్యక్తులందరూ జెండాకు అభిముఖంగా నిలబడాలి.
- జెండాను ఎగురవేసేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ నేలను తాకకూడదు. ఎగురవేసేటప్పుడు వేగంగాను, అవనతంచేసేటప్పుడు మొల్లగానూ దించాలి.
- ఉద్దేశపూర్వకంగా జెండాను తలకిందులు చేయడం, నీరు తదితర ద్రవాల్లో ముంచడం చెయ్యడం నేరం.
- ఎగుర వెయ్యడానికి ముందు జెండాలో పువ్వులు తప్ప ఇతర వస్తువులను ఉంచడం, జెండామీద ఏదైనా రాయడం కూడా నిషిద్ధం.
- జాతీయ పతాకాన్ని ప్రకటనలకు వినియోగించరాదు
- పతాకాన్ని ఏ విధమయిన ప్రకటనలకు ఉపయోగించరాదు. అలానే పతాక స్తంభం పైన ప్రకటనలను అంటించరాదు. కట్టరాదు.
- ఏదైనా ఒక ప్రతిమ, జ్ఞాపకం ఫలకానికి విశేషాలంకారంగానే తప్ప జెండాను ఏ వస్తువుకూ తొడుగుగా వాడరాదు,
- పతాకాన్ని ఎప్పుడూ నేలనుగానీ, నీటినిగానీ తాకరాదు. టేబుల్ క్లాత్‌గా గానీ, విగ్రహాల మీద, ఇతర వస్తువుల మీదగానీ కప్పరాదు. 2005లో సవరించిన నియమావళి ప్రకారం దుస్తుల మీద, యూనీఫారాల్లో జెండాను వాడవచ్చు. ఐతే నడుంకింది భాగంలో, లోదుస్తులమీద వాడరాదు. జెండాను దిండు గలీబులు మీద, చేతి రుమాళ్లమీద, ఎంబ్రాయిడర్ చేయడం నిషిద్ధం.

ఏలూరు వాతావరణం

గరిష్టం : 33.9 | కనిష్టం : 27.8

నేడు : చిరు జల్లులు పడే అవకాశం. గాలులు వీయవచ్చు. ఉదయం ఓ మోస్తరు వేడి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం.
గరిష్టం 33 డి.సె. కనిష్టం 25 డి.సె.

రేపు : పిల్ల గాలులు వీస్తాయి. పగలు వేడి వాతావరణం. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. రాత్రి కూడా వేడిగా ఉంటుంది.
గరిష్టం 33 డి.సె. కనిష్టం 25 డి.సె.

మంగళవారం : ఒకటి రెండు విడతలు ఓ మోస్తరు వర్షం పడే అవకాశం. ఓ మోస్తరు గాలులు వీయవచ్చు. పగలు వేడి వాతావరణం.
గరిష్టం 32 డి.సె. కనిష్టం 25 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు :

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

రైల్వే సమాచారం

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం నుంచి విజయవాడ వైపు

ట్రైన్‌నెం	పేరు	నుంచి-వరకు	సమయం
12739	గరీబ్‌రథ్	విశాఖపట్నం- సికింద్రాబాద్	00:13
12703	ఫలక్‌నామా	హౌరా – సికింద్రాబాద్	01:09
11020	కోణార్క్	భువనేశ్వర్ – ముంబై(సీఎస్‌టీ)	02:33
67262	పాసింజర్	రాజమండ్రి – విజయవాడ	04:43
57272	పాసింజర్	రాయగడ – విజయవాడ	05: 00
57232	పాస్ట్‌పాసింజర్	కాకినాడపోర్ట్ – విజయవాడ	07:11
17206	షిర్డీ ఎక్స్‌ప్రెస్	కాకినాడ–సాయినగర్(సోమ, బుధ, శని)	07:58
12841	కోరమాండల్	హౌరా – చెన్నై సెంట్రల్	08:16
18645	ఈస్ట్‌కోస్ట్	హౌరా– హైదరాబాద్	08:27
12805	జన్మభూమి	విశాఖ – సికింద్రాబాద్	09:56
57258	పాసింజర్	కాకినాడ – తిరుపతి	10:23
17221	లోకమాన్య	కాకినాడ–లోకమాన్య(బుధ,శని)	10:28
17240	సింహాద్రి	విశాఖపట్నం– గుంటూరు	11:29
12803	స్వర్ణజయంతి	విశాఖపట్నం– నిజాముద్దీన్(సోమ, శుక్ర)	11:53
22807	ఏపీ ఎక్స్‌ప్రెస్	సంత్రాగచ్చి– చెన్నై(బుద, శని)	11:57
12863	యశ్వంత్‌పూర్	హౌరా– యశ్వంత్‌పూర్	14:28
57226	పాసింజర్	విశాఖపట్నం– విజయవాడ	14:41
13351	బొకారో	ధన్‌బాద్‌టాటానగర్–అలెప్పీ	15:28
12717	రత్నాచల్	విశాఖపట్నం– విజయవాడ	16:19
18047	అమరావతి	హౌరా–వాస్కోడిగామా(మ,బు,శు,శ)	16:27
18463	ప్రశాంతి	భువనేశ్వర్–బెంగళూరు సిటీ	16:56
17488	తిరుమల	విశాఖపట్నం–తిరుపతి	18:05
12839	మెయిల్	హౌరా – చెన్నై సెంట్రల్	18:16
12842	కోరమాండల్	చెన్నైసెంట్రల్ –హౌరా	18:40
67299	పాసింజర్	రాజమండ్రి–విజయవాడ	18:23
12861	లింక్	విశాఖపట్నం–నిజాముద్దీన్	19:00
12727	గోదావరి	విశాఖపట్నం–హైదరాబాద్	21:28
12737	గౌతమి	కాకినాడ–సికింద్రాబాద్	22:24
12830	సూపర్‌పాస్ట్	భువనేశ్వర్ – చెన్నై(గురు)	22:06
18509	నాందేడ్	విశాఖపట్నం–నాందేడ్(మ,బు,శ)	23:20

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ



మూవీస్ నౌ
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్పెక్ట్రే



హెచ్‌బీవో
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్-3
రా.11.22 ఆర్గో



స్టార్ మూవీస్
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యేవ్ ఐస్ 2



మా మూవీస్
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్

బులియన్ నరసాపురం

24 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.29,060

22 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.27,170

వెండి కిలో ధర రూ.38,350

కొబ్బరి ధరలు పాలకొల్లు



పాత కాయ
(వెయ్యింటికి) రూ. 9,500

కొత్త కాయ
(వెయ్యింటికి) రూ. 9,000

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



ఎల్ఈడీ కాంతుల్లో పెనుగొండ

పెనుగొండ :

ఎల్ఈడీ లైట్లు పెనుగొండను మిరిమిట్లు గొలుపుతున్నాయి. చీకటి పడే సరికి ఈ లైట్లు పట్టణాన్ని పట్టపగలుగా మార్చేస్తున్నాయి. రోజురోజుకు పెరిగిపోతున్న విద్యుత్ చార్జీల ఆదా కోసం ఆంధ్ర ప్రదేశ్ నూతన, పునరుద్ధరణ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ జిల్లాలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసింది. పాత వీధి దీపాలను తొలగించి, కొత్త వాటిని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు ప్రారంభించింది. దీనిలో భాగంగా పెనుగొండను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. నెల రోజులుగా పెనుగొండలోని పాత వీధి దీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్త ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీనికిగాను పెనుగొండ పంచాయతీకి 1,280 ఎల్ఈడీ లైట్లు మంజూరు చేశారు. దీని వలన ఇప్పటి వరకూ నెలకు పంచాయతీకి వస్తున్న విద్యుత్ బిల్లు రూ.1.50 లక్షల నుంచి సగానికి పైగా తగ్గే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. తొలుత పెనుగొండ శివారు రామచంద్రరావు పేటలో ప్రారంభించి ప్రణాళికాబద్ధంగా లైట్లు అమరుస్తూ వస్తున్నారు. బజార్ రోడ్డు, పెనుగొండ–మార్టేరు రోడ్డు, పెనుగొండ–వడలి రోడ్డులో ఇప్పటికే ఎల్ఈడీ లైట్లు వేశారు. మరో నెలలో గ్రామమంతా ఎల్ఈడీ లైట్లు వేసే పని పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే ఎల్ఈడీ లైట్ల మార్పు నత్త నడకన సాగుతోందనే విమర్శలు ఉన్నాయి. అన్ని ప్రాంతాల్లోనూ పూర్తి స్థాయిలో ఈ లైట్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



అర్ధరాత్రివేళ ఎల్ఈడీ లైట్ల వెలుగులో పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్

ఫట్‌మన్న లైట్లు

ఎల్ఈడీ లైట్లు అమర్చి మూణ్ణాళ్లు కాకుండానే పెనుగొండ– మార్టేరు రోడ్డు, శాంతినగర్‌లోనూ విద్యుత్ హైటెన్షన్ లైన్ వెళుతుండటంతో ఆ దెబ్బకు సుమారు 20 ఎల్ఈడీ లైట్లు వెలగటంలేదు. దీంతో వారం రోజులుగా ఆయా ప్రాంతాలు చీకటిలో మగ్గుతున్నాయి. కొత్త లైట్ల ఏర్పాటుతోపాటు వీటిని కూడా మార్చాలని పలువురు కోరుతున్నారు.

'నంద్యాల ఎన్నికల్లో టీడీపీ అక్రమాలు'

పెనుగొండ : నంద్యాల ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు టీడీపీ అక్రమాలకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెలగల శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడుతూ ఉప ఎన్నికలతో నంద్యాల ప్రజలపై చంద్రబాబుకు ఎక్కడ లేని ప్రేమ వచ్చేసిందన్నారు. ఎన్నికల సందర్భంగా ఆయనకు నంద్యాల గుర్తుకు వచ్చిందన్న సంగతి అక్కడ ప్రజలు గ్రహించటంతో బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇతర జిల్లాల నుంచి విద్యార్థులను తీసుకువచ్చి సర్వే పేరుతో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఓటు వేయకపోతే పింఛన్లు ఆగిపోతాయంటూ ప్రచారం చేస్తూ భయ భ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కుటిల యత్నాలు మానుకోవాలని హితవు పలికారు. నంద్యాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు.

అలరించిన అంధ విద్యార్థుల సంగీత విభావరి



వనంపల్లి విద్యార్థి పాఠశాలలో కీర్తనలు ఆలపిస్తున్న అంధ గాయకులు

పెనుమంట్ర : నెగ్గిపూడి శివారు వనంపల్లి గ్రామంలోని విద్యార్థి పాఠశాల ఆవరణలో విశాఖపట్నంకు చెందిన అంధ విద్యార్థులు శనివారం ప్రత్యేక సంగీత విభావరి నిర్వహించారు. అంధ విద్యార్థులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ పడాల వెంకటరెడ్డి, సుధారాణి దంపతులు అంధ విద్యార్థులకు రూ.5,000 ప్రోత్సాహకంగా అందజేశారు. వచ్చిన చందాలను తమ పాఠశాల నిర్వహణకు వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. పాఠశాల హెచ్ఎం లక్ష్మీ నాగేశ్వరి పాల్గొన్నారు,

ఘనంగా విద్యార్థి ఉద్యమ ఆవిర్భావ దినోత్సవం

ఆచంట : సంఘటిత విద్యార్థి ఉద్యమ ఆవిర్భావ దినోత్సవం స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఎగురవేసిన ఆచంట మండల డివిజన్ కార్యదర్శి ఉన్నమట్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థుల పాత్ర ఎనలేనిదన్నారు. సమరయోధులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ మరిన్ని పోరాటాలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులు కూడా ఐక్యతతో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కె.ఈశ్వర్, మహేష్, హాస్టల్ వార్డెన్ కె.శ్రీనుబాబు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



సిద్ధాంతంలో మొక్క నాటిన సర్పంచ్ రత్నరాజు

పెనుగొండ : వాతావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సిద్ధాంతం సర్పంచ్ బిరుదగంటి రత్నరాజు అన్నారు. వెలుగు శాఖ ఆధ్వర్యంలో సిద్ధాంతంలో రోడ్డ పక్కన మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. నానాటికీ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలతో రాబోయే తరాలు ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటి నుంచి వారిని కాపాడటానికి మొక్కలు నాటవలసిన ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిందని, దీనికి ప్రజలు తోడ్పాటునందించాలని కోరారు. ఉప సర్పంచ్ నక్కా చినకాపు, మాజీ ఉప సర్పంచ్ కౌరు శ్రీరామమూర్తి, శీలం శ్రీను, కట్టా చిన శ్రీను, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ఎంతో అవసరం

పెనుమంట్ర : నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ఉందని వైద్యాధికారి ఎం.గంగునాయుడు అన్నారు. నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎ. రాజాఅక్కులు, లక్ష్మీదుర్గ, ఎం.విజయ్ పాల్గొన్నారు.

చిన్నారులందరికీ ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించండి



వడలిలో ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

పెనుగొండ : ప్రాణాంతక వ్యాధుల నివారణకు చిన్నారులందరికీ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని వడలి సర్పంచ్ పీతల మంజుల అన్నారు. వడలిలోని చిన్నారులకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధుల రాకుండా ఈ వ్యాక్సిన్ నిరోధిస్తుందని, దీంతో శిశుమరణాలు తగ్గుతాయన్నారు. వడలి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం బొడ్డు వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, పీతల రామకృష్ణపాల్గొన్నారు.

పోరాటయోధుడు కరుటూరి



ఎ.వేమవరంలో కరుటూరి స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఆచంట : ఎ.వేమవరం మాజీ సర్పంచ్, సీపీఎం నాయకుడు కరుటూరి సత్యనారాయణ గొప్ప పోరాట యోధుడని సీపీఎం జిల్లా నాయకుడు కేతా గోపాలన్ కొనియాడారు. శనివారం కరుటూరి 10వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపానికి గ్రామస్తులు, సీపీఎం నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథి గోపాలన్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా కరుటూరి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, రైతులు, పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని అన్నారు. పార్టీ నాయులు, కార్యకర్తలు కరుటూరిని స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని కోరారు. రైతు సంఘం నాయకులు ఇందుకూరి సూర్య నారాయణరాజు మాట్లాడుతూ డెల్టా రైతుల పాలిట శాపంగా మారిన నక్కల డ్రెయిన్ ముంపు శాశ్వత పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రజా సమస్యల కోసం పనిచేసిన నాయకులు ఎల్లప్పుడు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. వెన్నపు ప్రసాదు, సిర్రా విఘ్నేశ్వరరావు, వాసా రామ్మోహనరావు, జిల్లెళ్ల కృష్ణమూర్తి, గెద్దాడ త్రిమూర్తులు, కొండేటి సత్యనారాయణ , బొర్రా ధర్మారావు, జోగి సత్యనారాయణ, బళ్లారి సత్యనారాయణ కరుటూరి సత్యనారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Education

■నవోదయ–కోరుకొండ ఎంట్రన్స్ కై అత్యుత్తమ శిక్షణ నాగార్జున అకాడమి. ఏలూరు సంప్ర దించండి: 92466 61323. [P- 856301]

■ మెరైన్ కన్సల్టెన్సీ: షిప్‌లో(మర్చంట్‌నేవీ)జాబ్ చేయటం కోసం గైడెన్స్ ఇవ్వబడును.Q:మెకానికల్,ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్. ఇంటర్ M.P.C లో 60% మార్క్స్, I.T.I ఫిట్టర్ , 10th సంప్ర॥81799 91541 [P-856017]

■ **Medical Registration MBBS,** BDS, BA, MS, BUMS, ANM, GNM, D.Ed, B.Ed, D-Pharma more details. SMS/Whatsapp : 9893869473 [H-691403]

■ **SPOT ADMINISSION 2017** B.Sc (Agricuture), B.A.M.S, M.B.B.S. Cont: 9177379123, 9492028760, www.stenora.in [K-863601]

Goods

■**అన్ని సదుపాయాలు** గల జిమ్ పరికారాలతో సహా అమ్మబడును. భీమడోలు. సంప్రదించండి: 94920 41246. [P- 872800]

Real Estate

PLOT FOR SALE

■AP **నూతన రాజధాని అమరావతిని** ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/- మాత్రమే. ✆0863-2261313, 94904 51313 [G-46]

■APరాజధానిలో,SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్ 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటి శ్రీ సిటి లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌పై 09490450177 [G-316]

FLAT FOR SALE

■ కాకినాడ :రేచర్లపేట 72 sq yards ఫ్లాట్ అమ్మకానికి గలదు. స్పాట్ రిజిస్ట్రేషన్.సంప్ర: 9713211358,2385742 [C-617225]

■**విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 96031 45395 [B-377]

HOUSE FOR SALE

■ ఏలూరు ఆర్.ఆర్.పేట డా॥ ప్రభావతి హాస్పిటల్ రోడ్‌లో 119 గజాల కమర్షియల్ బిల్డింగ్ (నాగ క్యారమ్స్ షాప్) అమ్మకానికి గలదు.సంప్ర:9441644636, 8125556106 [C-884989]

■ **26 లక్షల నుండి 45 లక్షల వరకు గల 2** బెడ్ రూమ్స్ ఇండిపెండెంట్ బిల్డింగ్స్ ఏలూరులో అమ్మకానికి కలవు. సంప్ర: 9347532044, 9908610539. [HA-2342]

COMMERCIAL

■**కొయ్యలగూడెం** బస్ స్టాండ్ ఎదురుగా BSNL ఆఫీసు ప్రక్కన షోరూమ్స్‌కు షాపులకు ఆఫీసులకు అనుకూలంగా ఉండే బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును.సంప్ర: 9676722333,9346406263 [C-617214]

FOR LEASE

■**గొర్రెల పెంపకం కొరకు 50 ఎకరముల** ఎర్ర నేల బోర్లు వసతితో 10 సం॥ల లీజుకు కావలెను. ✆ 95055 05505, 99631 11119 [B-884118]

Services

■ **గిటార్,కీబోర్డ్ పాడ్స్** వయెలిన్, డాన్స్ (క్లాసికల్ & వెస్ట్రన్) స్పోకెన్ ఇంగ్లీష్ & హిందీ నెర్పించబడును భీమవరం , నిడదవోలు సంప్రదించండి: 88862 78811. [P-601796]

LOANS

■**అతి తక్కువ వడ్డీ 75 పైసలకే రుణాలు** ఇవ్వబడును. అగ్రికల్చర్, బిజినెస్, మార్టిగేజ్, పర్సనల్, ప్రాజెక్ట్, టేక్ ఓవర్, రియల్ ఎస్టేట్ వెంచర్స్ పై లోన్స్ ఇవ్వబడును. (10 లక్షల నుండి 50 కోట్ల వరకు) సంప్ర: కర్నూలు – 91210 10122, 91210 05122, 91210 06122. [L-598055]

HEALTH

■**H.I.V. వ్యాధిగ్రస్తులకు** CD4 కౌంట్ పెరుగుదలకు, ఆయుర్వేద చికిత్స మరియు అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చూడబడును. అపాయింట్‌మెంట్ కొరకు రామకృష్ణ, రావులపాలెం. సెల్ :98662 54584 [R-840118]

ASTROLOGY

■**కేరళ మాంత్రిక జ్యోతిష్యం.** మీ ఏరకమైన సమస్యయైనా 2 గం॥లలో పరిష్కారం. స్త్రీ/పు వశీకరణ 100% గ్యారంటీ. పండిత్ వామన్ భట్. Ph: 72888 01008 [V- 596878]

AYURVEDIC

■**దాంపత్య సమస్యా?**వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 8885808066. [H-693384]

యాత్రలు

■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీ లంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

XEROX MECHINES

■**Konica Minolta, Keysara (Brand New)** Canon (RC) A4, A3 Black & White, Colour మిషన్స్‌పై ఇండిపెండెన్స్‌డే సందర్భంగా స్పెషల్ డిస్కౌంట్ కలదు. Wanted Resallers. Sree Raama Sai Office Solutions Pvt. Ltd, Xerox Mechines Sales & Service. కామయ్యతోపు సెంటర్, విజయవాడ.✆ 92464 99456, 9248385555. [B-884172]

Wanted

■**Marketing Executives, Data Entry** Operators and Software developers are needed at Eluru, 9951996171, 9441855841. [P-869363]

■**Wanted 4th E.M Teacher** Computer Faculty and office clerk SRI LAXMI VIDYA NIKETAN,ELURU. cell:94411 50282. [P- 856302]

■**Wanted NUR , LKG , UKG Teachers, Accountant, P.E.T, Receptionist, Asst. Teachers Urgently.Qualification:Degree with English medium cont:Tanuku,**94921 07599. [P- 601797]

■ Wanted Sales managers for leading life insurance company. Attractive salary , conveyance and incentives. Minimum 3 years sales experience-Age above 25 years cont: 77805 31221 [P- 856020]

■**కేబుల్ T.V నెట్‌వర్క్** ఉండ్రాజవరం మండలంలోని పాలంగి గ్రామములో అసిస్టెంట్ టెక్నీషియన్ గా పనిచేయుటకు 18 నుండి 25 సం॥ లలోపు వయస్సు కలవారు కావలెను. సంప్ర॥:93467 21353. [P-601795]

■**జంగారెడ్డిగూడెం డా॥M.G.K రెడ్డి డిగ్రీ** కాలేజ్ లో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ కావలెను. సంప్రదించండి: 98484 08580, 94412 56716. [P-856303]

■**శ్రీవిజయ వాచ్ & ఎలక్ట్రానిక్స్** ఏలూరు నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ & సేల్స్ మెన్స్ కావలెను. సంప్రదించండి: 9948544444 ,08812-230909. [P- 869384]

■**ఏలూరులో ప్రముఖ ల్యాబ్** నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన ల్యాబ్ టెక్నీషియన్స్ (M.L.T) రిసెప్షనిస్ట్ మరియు ఆఫీస్ బాయ్స్ కావలెను. సంప్ర॥99899 65777,91773 43222. [P- 869381]

■**హర్ష ఎంటర్ ప్రైజస్ , హర్షడిష్** T.V నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ Demo Boys కమీషన్ పద్ధతి పై కావలెను.సంప్రదించండి:94902 33961,94917 23961. [P- 869382]

■**ఉండ్రాజవరం షాపులోకి** వెల్డింగ్ వర్కర్స్ మరియు షాపులో ఎకౌంట్స్ రాయటానికి లెడి కావలెను. అర్హత : 10th సంప్రదించండి:88866 26999 , 98669 58503. [P- 601794]

■**భీమవరం నందు చిన్న కిరాణాషాపులో** పని చేయుటకు అనుభవం గల వర్కర్ కావలెను.జీతం:6000పై/అనుభవం లేని వార్కి కూడా ప్రాధాన్యత.జీతం:4500 పై కలదు.టైమ్ 9.00 టు 8.30 సంప్రదించండి : 98498 87842. [P- 2463]

■ **సూర్య హాస్పటల్ కొవ్వాక** (ఏలూరు నుండి 7 కి.మీ)నందు FULL TIME రిసెప్షనిస్ట్ (F),ఫార్మసిస్ట్(F), నర్సులు(F), ల్యాబ్ & X-Ray టెక్నీషియన్ (M/F),PA(M) కావలెను.వసతి భోజన సదుపాయం కలదు 90104 20771 , 94905 20771. [P- 869379]

■**విజయవాడలో ముగ్గురికి వంట చేయుటకు** ఏ బాదర బందీ లేని ఆడమనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం. అందరూ సంప్రదించగలరు. బ్రాహ్మణులకు ప్రాధాన్యత. ✆ 81790 19731. [B-601297]

■ Wanted Dynamic sales men (Min 1 yrs,Exe in FMCG/OTC) For a Reputed Ayurdedic company to promote in FMCG/OTC Segment Salary 1 0,000+Experience+ incentives. Con: 9989182777 [C-617220]

■**పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో** ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■**ప॥గో॥జిల్లాలో సేంద్రియ** ఉత్పత్తులతో అగ్రగామి అయిన ప్రముఖ ఫెర్టిలేజర్ కంపెనీలో గ్రామాల / మండలాల వారీగా పనిచేయుటకు స్టాఫ్ కావలెను.గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు ప్రాధాన్యత. జీతం+అలవెన్స్ 10వేలు ఆపైన .సంప్ర॥78938 68779. [P- 872911]

■**Graduate Lady Teachers** with E.M Back ground to Teach 3rd class and P.E.T to handle games.M/F Teacher's to teach English 5th to 7th Brilliant's E.M School ,near Birla Bhavan centre Eluru-1.contact: 94407 11899. [P- 869383]

■**రామకృష్ణ ఓల్డేజ్ హోం హైదరాబాద్‌కు సూపర్** వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు. వయస్సు 30–50 సం॥ చదువు 10th- డిగ్రీ. నాగోల్. Ph: 9505124000, 9505125000 [H-693952]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలిం చిన పిదప ప్రతి స్పందించాల్సింది గా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



పాడి-పంట

రైతుల ఆశలను వమ్ము చేస్తున్న తెగుళ్లు

- వరి పంటను ఆశించిన అగ్గి తెగులు,కాండం తొలుచు పురుగు

కామవరపుకోట :

ఖరీఫ్‌లో వరి పంటపై అగ్గి తెగులు, కాండం తొలుచు పురుగు దాడి అధికంగా కనిపిస్తోంది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటను సాగు చేస్తే చేలపై తెగులు ఉధృతి ఆందోళన కలిగిస్తోందని రైతులు వాపోతున్నారు. సార్వా నాట్లు వేసింది మొదలు కోతలు కోసే వరకు మెట్ట ప్రాంత రైతు ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటూ పంట పండిస్తున్నాడు. ప్రస్తుతం వరి చేలను అగ్గి తెగులు, కాండం తొలుచు పురుగు ఆశించాయి. మెట్ట ప్రాంతంలో ఎంటీయూ 1001, ఎంటీయూ 1061, ఎంటీయూ 1075, ఎంటీయూ 1121, పీఎల్ఏ 1100 రకాల వరి రకాలను ఎక్కువగాను, బీపీటీ 5204, ఎంటీయూ 1010, ఎంటీయూ 7029 రకాలను కొద్దిగాను సాగు చేస్తున్నారు. వాతావరణంలో తేమ శాతం అధికంగా, రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడంతో ఈ తెగుళ్ల వ్యాపిస్తున్నట్టు మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు పేర్కొన్నారు.

అగ్గి తెగులు–లక్షణాలు

ఆకులపై ముదురు గోధుమ రంగు అంచుతో మధ్యలో బూడిద రంగు మచ్చలు నూనె కండె ఆకారంలో ఉంటాయి. ఆకులు ఎండిపోతాయి. చేను కుచించుకుపోతుంది. ఆకులు ఎండి పోవడంతో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్క చనిపోతుంది.

నివారణ

వరిచేల గట్లను గడ్డి లేకుండా శుభ్రంగా ఉంచాలి. 120 గ్రాముల ట్రైసైక్లోజోల్ మందును ఎకరానికి 200 లీటర్ల నీటికి లీటరు వేప నూనెను కలిపి మొక్క తడిసేలా పిచికారీ చేయాలి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు పిచికారీ చెయ్యాలి.



కామవరపుకోటలో అగ్గితెగులు ఆశించిన వరి దుబ్బు, (అంతరచిత్రం) డి.ముత్యాలరావు, ఏఓ

కాండం తొలిచే పురుగు–లక్షణాలు

నారుమడి దశ నుంచి ఈనిక దశ వరకు ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పిలక దశలో మొవ్వ చనిపోతుంది.

నివారణ

3జీ గుళికలు ఎకరాకు ఆరు కిలోలు లేదా ఫటేరా గుళికలను నాలుగు కిలోలు ఇసుకలో కలిపి చల్లాలి.

బియ్యపు గింజపై అద్భుతం

పోడూరు : బియ్యం గింజల్లో రాళ్లు ఏరాలంటేనే చుక్కలు కనబడతాయి. అటువంటిది ఎంతో చిన్నగా ఉండే బియ్యం గింజపై విల్లును ఎక్కిపెట్టిన శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి విగ్రహాలను నిలబెట్టడం ఊహకే అందనిది. కానీ నరసాపురానికి చెందిన యువకుడు, సూక్ష్మ చిత్రకారుడు కొప్పినీడి విజయమోహన్ తనకు ఆలోచన వచ్చిందే తడవుగా ఈ ఘనత సాధించాడు. ముందుగా సన్నని కొబ్బరిపీచుతో సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయుడు చిత్రాలను చెక్కి బియ్యం గింజపై నిలబడేలా అమర్చాడు. ఆ బియ్యం గింజను టూత్‌పిక్‌పై అమర్చాడు. చూడడానికి ఈ చిత్రం ఎంతో అబ్బురపరుస్తోంది. విజయమోహన్ దగ్గర ఇటువంటి సూక్ష్మచిత్ర కళాఖండాలు దాదాపు 1200 వరకు ఉన్నాయి. బియ్యపు గింజలు, పెన్సిల్‌ముక్కపై చిత్రాలు చెక్కడం ఆయన హాబీ. ఈ క్రమంలో ఆయన పలు అవార్డులు, రికార్డులు సాధించారు. పోడూరు మండలం ఎంపీపీ గుంటూరి వాణి పెద్దిరాజు దంపతులను కలవడానికి శనివారం విజయమోహన్ కొమ్ముచిక్కాలకు వచ్చాడు. తాను తయారుచేసిన పలు సూక్ష్మ కళాఖండాలను ఎంపీపీ దంపతులకు చూపించాడు. ఈ సందర్భంగా వాణి పెద్దిరాజు దంపతులు విజయమోహన్‌ను అభినందించారు.




బియ్యపుగింజపై సీతారామ, లక్ష్మణుడు, ఆంజనేయుడు, (అంతరచిత్రం) సూక్ష్మ చిత్రకారుడు కొప్పినీడి విజయమోహన్

ఏసీబీ దూకుడు

- మూడేళ్లు.. 29 కేసులు
- ఆరునెలల్లో రెండు రెట్లు పెరిగిన దాడులు
- ఆకస్మిక తనిఖీలు.. ట్రాప్‌లు
- అవినీతి అధికారుల్లో గుబులు
- ప్రజలూ సహకరించాలంటున్న ఏసీబీ అధికారులు


గోపాలపురం బీసీ హాస్టల్‌లో తనిఖీలు చేస్తున్న ఏసీబీ డీఎస్పీ గోపాలకృష్ణ, అధికారులు

కొవ్వూరు:

జిల్లాలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. మూడేళ్లతో పోల్చితే ఈ ఏడాది అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. దీంతో ఉద్యోగుల్లో కలవరం మొదలైంది. వీటిలో కూడా గత ఆరునెలల్లో చేసిన దాడులే అధికంగా ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 12 మంది అవినీతి అధికారులను ఏసీబీ ట్రాప్ చేస్తే ముగ్గురు ఉద్యోగులకు ఆదాయనికి మించి ఆస్తులున్న కేసులు, మరో ఐదు చోట్ల ఆకస్మిక తనిఖీలు చేశారు. గత ఏడు నెలల కాలంలో ఏసీబీ జూలు విదిల్చింది. ఏకంగా ఇరవై దాడులు చేయడం ఇందుకు నిదర్శనం. దీంతో అక్రమ ఆస్తులు కూడబెట్టిన అధికారుల్లో వణుకు పడుతోంది. ఎప్పుడు తమపై ఆకస్మికంగా దాడులు చేస్తారోనని చెక్ పోస్టులు, హాస్టల్ ఉద్యోగులు కలత చెందుతున్నారు.

రెండు రకాల కేసులపై దృష్టి

ఏసీబీ ప్రధానంగా రెండు రకాల కేసులపై దృష్టి సారిస్తోంది. ఒకటి ట్రాప్ కేసులు, రెండు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు. వీటికి తోడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. ట్రాప్ కేసుల్లో ఫిర్యాదుదారులు అధికారులకు పూర్తిగా సహకరిస్తేనే అవినీతి అధికారులకు శిక్ష పడుతుంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో అవినీతి అధికారికి సంబంధించిన సమాచారం అందిస్తే సరిపోతుంది. ఏసీబీ తనిఖీల సందర్భంగా వ్యత్యాసాలు కనిపిస్తే కేసులు నమోదవుతాయి. సాధరణంగా ఏసీబీ కేసుల్లో శిక్షలు పడిన దాఖాలు తక్కువని చెప్పవచ్చు. విచారణ సుదీర్ఘకాలం సాగడంతో కేసులు నీరుగారుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా ఈ ఏడాది జిల్లాలో పంచాయతీరాజ్ ఈఈ, ముగ్గురు సబ్ రిజిస్ట్రార్లు, సర్వేయర్, పోలీసు హెడ్ కానిస్టేబుల్, ఫారెస్ట్ అధికారి, పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

సంవత్సరం	కేసులు సంఖ్య	అరెస్టైన వారి సంఖ్య	అక్రమ ఆస్తుల కేసుల సంఖ్య
2015	8	8	1
2016	9	9	1
2017	12	15	3
మొత్తం	29	32	5

మూడేళ్ల కాలంలో..

2015లో జనవరి నుంచి డిసెంబర్ వరకు ఎనిమిది మంది ఉద్యోగులను ఏసీబీ అధికారులు ట్రాప్ చేశారు. వీరిలో ఎనిమిది మందిపై కేసులు నమోదయ్యాయి. గతేడాది ఏడాది తొమ్మిది మందిని ట్రాప్ చేయగా వీరందరిపై కేసులు నమోదు చేశారు. అక్రమ ఆస్తులు కూడబెట్టడం, ఆదాయానికి మించిన ఆస్తులున్న కేసులు గత రెండేళ్లలో ఒక్కోటి మాత్రమే నమోదయ్యాయి. 2015లో జిల్లా పంచాయతీ అధికారి ఎల్.శ్రీధరరెడ్డిపై కేసు నమోదు చేశారు. రూ.1.50 కోట్లు ఆదాయానికి మించి ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించినా రూ.90 లక్షలు అక్రమ ఆస్తులను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గతేడాది మునిసిపల్ డీఈ సత్యనారాయణ వద్ద రూ. 1.20 కోట్లు అక్రమ ఆస్తులు గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ ఏడాది మాత్రం ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్న కేసులు మూడు నమోదు చేశారు. ఏలూరులో ఈ ఏడాది మార్చిలో సబ్ ట్రెజరీ ఆఫీసర్ గణేష్‌బాబుపై దాడి చేసి సుమారు రూ.2 కోట్లు అక్రమ ఆస్తులున్నట్టు గుర్తించారు. ఇటీవల ఏలూరులో సాంఘిక సంక్షేమ అధికారి గ్రేడ్–1 అన్నపూర్ణయ్య వద్ద రూ.2.50 కోట్లు విలువైన ఆస్తులను గుర్తించారు. ఈ ఆస్తులకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తున్నారు. ఈనెల 4న భీమడోలు పంచాయతీరాజ్ డీఈఈ సలీం లంచం తీసుకుంటూ పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ అధికారికి సుమారు రూ.నాలుగు కోట్ల మేరకు ఆస్తులున్నట్టు గుర్తించారు. వీటిలో కొన్ని వంశపారంపర్యంగా వచ్చినవి కూడా ఉన్నాయని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. సలీంకు చెందిన ఆరు లాకర్లు ఉంటే మూడు తెరిచారు. మరో మూడు లాకర్‌లు తెరవాల్సి ఉంది. ఇంతవరకు రూ.1.50 కోట్లు విలువైన అక్రమ ఆస్తులను గుర్తించినట్టు అవినీతి నిరోధక శాఖ అధికారులు చెబుతున్నారు.

ఆకస్మిక తనిఖీలు.. అధికారుల బెంబేలు

ఇటీవల బుట్టాయగూడెం ఎస్టీ, గోపాలపురంలో బీసీ సంక్షేమ వసతి గృహాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. గోపాలపురంలో అవకతకలకు పాల్పడిన వార్డెన్‌తోపాటు వంట మనిషి, జూనియర్ అసిస్టెంట్‌పై కేసు నమోదు చేశారు. దీంతో ఉన్నతాధికారులు వీరిని సస్పెండ్ చేశారు. బుట్టాయగూడెంలో వార్డెన్‌పై కేసు నమోదు చేశారు. రాష్ట్ర సరిహద్దులో ఉన్న బోర్డర్ చెక్‌పోస్టుల్లోను ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. రవాణా శాఖకు చెందిన చెక్‌పోస్టుల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి వ్యత్యాసాలు గుర్తించారు. నలుగురు ఉద్యోగులను బాధ్యులుగా చేసి క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేశారు. గతంలో అక్కడే వాణిజ్యపన్నుల శాఖ చెక్‌పోస్టులో తనిఖీలు చేసి ఆరుగురి సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేశారు. కొవ్వూరులో భూసేకరణాకారి కార్యాలయంలోను తనిఖీ చేశారు. రాజమహేంద్రవరం ఎస్‌డీఈ కార్యాలయంలో పరిహారం చెల్లింపుల కేసులో రూ.3 లక్షలు లంచం తీసుకున్న వ్యవహారంలో ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

ప్రజలూ సహకరించాలి

ప్రజలు తమవంతు సహకారం అందిస్తే అవినీతి అధికారుల ఆట కట్టిస్తాం. లంచం అడుగుతున్నట్టు సమాచారం అందిస్తే దాడి చేసి పట్టుకుంటాం. ఆదాయానికి మించి ఆస్తులున్న అధికారులకు గురించి సమాచారం తెలియజేయంది. వివరాలకు సెల్ నంబర్లు 94404 46157, 94404 46158,94404 46159లో సంప్రదించాలి.

– వి.గోపాలకృష్ణ, అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ

రెండు లారీలు ఢీ

- పాల ట్యాంకర్ క్లీనర్ మృతి
- మరో ఇద్దరికి గాయాలు


ప్రమాదానికి కారణమైన పశువుల పేడ లారీ, పూళ్ల వద్ద జాతీయ రహదారిపై మృతి చెందిన పాస్కల్

భీమడోలు: జాతీయ రహదారిపై మండలంలోని పూళ్ల ఇందిరమ్మ కాలనీ వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ క్లీనర్ మృతిచెందగా మరో ఇద్దరు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి.. దెందులూరు మండలం పోతునూరుకు చెందిన పాస్కల్ (45) గుండుగొలను తిరుమల పాల డెయిరీలో లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. రాత్రి పాలలోడుతో ట్యాంకర్‌పై అమలాపురం బయలుదేరాడు. ఈక్రమంలో పూళ్ల ఇందిరమ్మ కాలనీ సమీపంలో వద్ద వీరి పాల ట్యాంకర్ ఆగింది. ఇదే సమయంలో ఆగడాలలంక నుంచి తాడేపల్లిగూడెం వెళుతున్న పశువుల పేడ లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ట్యాంకర్‌లోని పాస్కల్ రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. పశువుల పేడ లారీలోని కూలీలు తాడేపల్లిగూడెంకు చెందిన ఆర్.రమణమ్మకు తీవ్ర గాయాలు కాగా, ఆమె తమ్ముడు జి.ఎల్లంనాయుడుకు గాయాలలయ్యాయి. ఇదే సమయంలో ఇటుగా వెళుతున్న మంత్రి కేఎస్ జవహర్ ఇక్కడ ఆగి పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారమిచ్చారు. భీమడోలు ఎస్సై శ్రీరామగంగాధర్ ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. పెట్రోలింగ్ సిబ్బంది, 108 అంబులెన్స్ సిబ్బంది పాస్కల్‌ను ఆస్పత్రికి తీసుకువెళ్లేందుకు ఆలస్యం కావడంతో మృతి చెందాడు. క్షతగాత్రులిద్దరినీ భీమడోలు 108 అంబులెన్స్ సి బ్బంది తాడేపల్లిగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. భీ మడోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంప్యూటర్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

పెంటపాడు: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ఉపాధ్యాయుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి సమష్టిగా తీసుకెళ్లి పరిష్కారం కోసం పాటుపడతామని జిల్లా కంప్యూటర్ ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గం తీర్మానించింది. తాడేపల్లిగూడెం జెడ్పీ హైస్కూల్‌లో శనివారం ప్రభుత్వ పాఠశాలల కంప్యూటర్ టీచర్ల సంఘ జిల్లా సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా సీహెచ్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షుడిబంటు నాగబాబు, కార్యదర్శిగా సీహెచ్ సాయికిరణ్, సహాయ కార్యదర్శిగా అజయ్, కోశాధికారిగా హారికా దివ్య, సభ్యులను ఏకగ్రీవ్రంగా ఎన్నుకున్నారు. యూటీఎఫ్ నాయకులు షేక్ సాబ్జీ, ఉపాధ్యాయులు హాజరయ్యారు. జిల్లాలోని కంప్యూటర్ టీచర్లు పాల్గొన్నారు.

భర్తను కడతేర్చబోయి.. కటకటాల పాలై..

భార్యతో సహా ముగ్గురు అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై వీర్రాజు వెనుక నిందితులు

దేవరపల్లి: వివాహేతర సంబంధం నేపథ్యంలో భర్తను కడతేర్చేందుకు పథకం రూపొందించిన భార్యతో పాటు మరో ముగ్గురిని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ద్వారకాతిరుమల ఎస్సై ఐ.వీర్రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కప్పలకుంటకు చెందిన రైతు నక్కా వెంకన్నబాబు (శ్రీను)కు శివనాగలక్ష్మితో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. ఆమెకు దూబచర్లకు చెందిన కోటపోతుల శివరామప్రసాద్‌తో వివాహేతర సంబంధం ఉంది. ఈ నేపథ్యంలో భర్త వెంకన్నబాబును అడ్డుతొలగించేందుకు మండలంలోని జి.కొత్తపల్లికి చెందిన బోడ నాగసూరిబాబును వీరు సంప్రదించారు. సూరిబాబు సమీప గ్రామమైన సీహెచ్ పోతేపల్లిలోని తన బంధువు నిట్టా అయ్యప్పస్వామిని కలిసి వెంకన్నబాబును హతమార్చేందుకు రూ.20 వేలకు సుపారీ కుదిర్చాడు. వీరంతా పథకం ప్రకారం ఈనెల 5న వెంకన్నబాబు గుణ్ణంపల్లిలోని పాలకేంద్రంలో పాలుపోసి తన బైక్‌పై స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా పోలవరం కాలువ బ్రిడ్జి వద్దకు వచ్చేసరికి అయ్యప్పస్వామి అతడి వాహనాన్ని ఆపాడు. తన స్నేహితుడు తాగి పడిపోయాడని, సహాయం చేయాలంటూ వెంకన్నబాబును పోలవరం కాలువ వైపునకు తీసుకెళ్లాడు. ఎవరూలేని ప్రదేశంలో వెంకన్నబాబుపై అయ్యప్పస్వామి ఇనుపరాడ్డుతో దాడిచేసి గాయపరిచాడు. దాడిలో వెంకన్నబాబు రెండుకాళ్లు విరిగి, తలకు తీవ్రగాయాలయ్యాయి. అతడు మృతిచెందాడని భావించిన అయ్యప్పస్వామి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుతున్న వెంకన్నబాబును స్థానికులు హుటాహుటిన ఏలూరు ప్రభుత్వాస్పత్రికి అక్కడి నుంచి విజయవాడ తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ద్వారకాతిరుమల ఎస్సై ఐ.వీర్రాజు దర్యాప్తు చేశారు. కాల్‌డేటా ఆధారంగా బాధితుడి భార్య శివనాగలక్ష్మి, శివరామప్రసాద్, బోడా నాగసూరిబాబు, నిట్టా అయ్యాప్పస్వామిని అరెస్ట్ చేశారు. వీరిని కోర్టులో హాజరుపరుచనున్నట్టు ఎస్సై చెప్పారు.

ఆ పాత మధురం..

ఇప్పటికీ పనిచేస్తున్న అ'పూర్వ' వస్తువులు

భద్రంగా వినియోగిస్తున్న ఉపాధ్యాయుడు సూర్యకుమార్

ఇంట్లో ఉండే గృహోపకరణాలు, వస్తువులు 10 ఏళ్లు, 20 ఏళ్లు జాగ్రత్తగా వాడటమే చాలా గొప్ప.. అటువంటిది 40 ఏళ్లు, 50 ఏళ్లు, ఆ పైగా వస్తువులు వాడడం చాలా అరుదు. అది కొందరికే సాధ్యం. ఆ కోవకే చెందుతారు గుమ్మూలూరు మెయిన్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్యకుమార్. ఆయన పాలకొల్లు శంభునిపేటలో నివసిస్తున్నారు. ఆయన ఇంట్లోని గోడ గడియారం 1980 నాటిది. ఇప్పటికీ అది ఒక్కసారి కూడా రిపేర్ రాకుండా సమయాన్ని సక్రమంగా చూపిస్తోంది.


1980 నాటి గోడ గడియారం



ఇక వీరింట్లో 1980 నాటి నేషనల్ రేడియో, పానసోనిక్ రేడియో ఉన్నాయి. ఇప్పటికీ అవి సక్రమంగా పనిచేస్తున్నాయి. నేషనల్ రేడియోకు మాత్రం రెండు సార్లు రిపేరు చేయించినట్టు సూర్యకుమార్ చెప్పారు. అలాగే 60 ఏళ్ల కిందటి తాళం కప్పలు ఉన్నాయి. ఇందులో ఒక ఇత్తడి తాళం కప్పపై రూ.7.50, మరో ఇత్తడి తాళంకప్పపై రూ.12.00గా ప్రచురించి ఉంది. ఇంకా 1960 నాటి గాజు చెంబు ఇప్పటికీ కొత్తచెంబులా మెరిసిపోతుండడం విశేషం. 1960 నాటికి చెందిన ఆటోమేటిక్ రిస్ట్ వాచీని సూర్యకుమార్ మామగారు ఆయనకు బహుమతిగా ఇచ్చారు. ఇప్పటికీ సూర్యకుమార్ ఆ వాచీనే వాడటం విశేషం. ఈ వాచీకి కీ ఇవ్వనవసరం లేదని చెప్పారు. 1950లో తయారు చేసిన పింగాణీ ప్లేట్లు, టీ జార్ కూడా ఆయన వద్ద ఉన్నాయి. పాత వస్తువులు పాడవకుండా ఎక్కువ కాలం మన్నేలా జాగ్రత్తగా చూసుకుంటామని, అందుకే ఇంతకాలం ఉన్నాయని సూర్యకుమార్ 'సాక్షి'కి తెలిపారు.

– గుమ్మలూరు (పోడూరు)



60 ఏళ్ల నాటి తాళం కప్ప


ఆటోమేటిక్ రిస్ట్ వాచ్


నాటి 'నేషనల్' కంపెనీ రేడియో


ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్యకుమార్


నాటి పింగాణీ ప్లేట్లు, జార్

ఒకే స్కూల్‌లో 35 మంది


భీమడోలు మానసలో ఎడమ చేతి వాటం గల విద్యార్థులు

భీమడోలు : సాధారణంగా ఎడమ చేతి వాటం వారి మెదడులోని కుడివైపు భాగం, కుడి చేతి వాటం వారి మెదడుల్లోని ఎడమ భాగం చురుగ్గా పని చేస్తుంది. జన్యు మార్పుల వల్ల ఎడమ చేతి వాటాన్ని ప్రదర్శించేవారిలో మల్టీ టాస్క్ ప్రతిభ ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. సాధారణంగా ఎడమ చేతివాటం వారంటే సమాజంలో కొద్ది చిన్న చూపు. వీరు కుడి చేతి పనులు చేసే తరుణంలో పలు అటంకాలు ఎదుర్కొంటారు. అయితే అనేక ప్రయోజనాలున్నాయని నిపుణులుంటున్నారు. భీమవరం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వంద మందికి పైగా విద్యార్థులు ఎడమ చేతితో రాస్తారు. భీమడోలులోని మానస ఇంగ్లిషు మీడియం పాఠశాలలోని 35 మంది వరకు ఎడమ చేతితోనే రాస్తుండడం విశేషం. వీరంతా తమ పలకలపై, నల్లబోర్డులపై ఎడమ చేతితోనే రాస్తారు. చిత్రలేఖనంలో అద్భుత ప్రతిభ చూపుతున్నారు. ఇదీ ఇలా ఉండగా అరుదుగా మరికొందరు ఎడమ, కుడి చేతి వాటాలతో చదువులో రాణిస్తున్నారని ప్రిన్సిపాల్ యలమర్తి రవీంద్రకుమార్ తెలిపారు.

త్రోబాల్‌లో ముందంజ

నిడదవోలు : మండలంలో పెండ్యాల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు వల్లూరి మీనా సుప్రియ, వాకా గణేష్ ఎడమ చేతి వాటంతోనే త్రోబాల్ క్రీడలో రాణిస్తున్నారు. ఎడమచేతితో విసిరిన త్రోబాల్ చాలా వేగంగా లక్ష్యాన్ని చేరుకుంటుందని వారు చెప్తున్నారు. కుడి చేతికన్నా ఎడమ చేతిలోనే బలం ఉంటుందని, చిన్నప్పటి నుంచి అన్ని పనులు ఎడమ చేతితోనే చేస్తున్నామని చెప్పారు. త్రోబాల్ క్రీడతో పాటు చిత్రలేఖనంలోనూ వీరు ప్రావీణ్యత సాధించారు. గత ఏడాది కర్ణాటకలో జరిగిన జాతీయస్థాయి త్రోబాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఏపీ తరపున వీరిద్దరు పాల్గొన్నారు. సుప్రియ నేషనల్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలలో రన్నర్‌గా నిలిచింది.


త్రో బాల్ విసురుతున్న వల్లూరి మీనా సుప్రియ


త్రో బాల్ విసురుతున్న వాకా గణేష్

చేతి రాత ఎంతో బాగుంటుంది



చిన్నప్పటి నుంచి ఎడమ చేతి వాటంతోనే పనులు చేసుకుంటున్నాను. నోట్స్, బోర్డుపై రాయడం వంటి పనులు కూడా ఎడమ చేతివాటమే. కుడి చేతి రాతకన్నా ఎడమ చేతి రాత ఎంతో అందంగా ఉంటుంది.

– కొచ్చర్ల జయలక్ష్మి, తెలుగు పండిట్, ఎన్టీఆర్ మునిసిపల్ హైస్కూల్, నిడదవోలు,

గుడ్డు.. వెరీ బ్యాడ్


గుడ్డు ఉడక పెట్టగానే ఇలా..

- అంగన్‌వాడీ కేంద్రాలకు కుళ్లిన గుడ్లు సరఫరా
- పథకం అమలులో అధికారుల అలక్ష్యం
- ఆరోగ్య సమస్యలపై లబ్ధిదారుల ఆందోళన

నిడమర్రు : ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంగా కోడి గుడ్లు అందిస్తోంది. అయితే ఈ పౌష్టికాహారం నాణ్యత విషయంలో అనేక లోపాలు ఉన్నట్టు తేలింది. నిడమర్రు మండలంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన గుడ్లు పలు చోట్ల కుళ్లిపోయినట్టు లబ్ధిదారులు గుర్తించారు. అంగన్‌వాడీ నిర్వాహకులు ఏమాత్రం పట్టించుకోకుండా ఈ కుళ్లిన గుడ్లనే లబ్ధిదారులకు అందజేయడం విశేషం.

జిల్లావ్యాప్తంగా..

జిల్లాలో 18,213 మంది గర్భిణులు, 14,681 మంది బాలింతలు, 3 సంవత్సరాల్లోపు చిన్నారులు 80 వేల మంది, 3 స... రులు 90 వే... బాలింతలక... ఆదివారం ... కోడిగుడ్లు ... 3 నుంచి 5 ... 2 కోడి గుడ్ల... ఎక్కువ శా... టంతో చిన్నా... తీసుకునేంద... వారం స్థాని... లకు 11 రో... సారి ఇచ్చార... అన్ని కోడిగు... తో ముురుగు...

లెఫ్ట్ ఆల్వేస్ రైట్

ప్రముఖ తత్త్వవేత్త అరిస్టాటిల్, చంద్రుడిపై మొట్టమొదట కాలుమోపిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, మోనాలిసా సృష్టికర్త లియోనార్డ్ డావిన్సీ, అమెరికా మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా, ఇండియాలో ప్రధాని నరేంద్రమోదీ, వ్యాపార వేత్తలు రతన్‌టాటా ఇలా చెప్పకుంటూ పోతే ఎడమచేతి వాటం ప్రముఖుల జాబితా చాంతాడంత. కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అన్న రీతిలో జనాభాలో 10 శాతం మంది వీరే. వీరంతా కళా, క్రీడా, సంగీత రంగాల్లో రాణిస్తూ లెఫ్ట్.. బట్ ఆల్వేస్ రైట్ అనిపించుకుంటున్నారు. మన జిల్లాలోనూ అనేక మంది 'అదెంత పని.. ఎడమచేత్తో చేసేస్తాం' అనే వారున్నారు. ఆదివారం ప్రపంచ ఎడమచేతి వాటం వ్యక్తుల దినోత్సవం సందర్భంగా ఈ ప్రత్యేక కథనం



- ...మ చేతివాటం ...బితాలో ...దరో ప్రముఖులు
- ...భాలో 10 శాతం ...ంది వీరే
- ..., క్రీడా, సంగీత ...గాల్లో అద్భుత ...ించు
- ... ఎడమ ... వాటం ...క్తుల దినోత్సవం



జంగారెడ్డిగూడెం ప్రతిభా పాఠశాలలో ఎడమ చేతి వాటం విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

ఎడమచేతివాటం విద్యార్థులకు పోటీ

జంగారెడ్డిగూడెం : స్థానిక ప్రతిభ పాఠశాలలో శనివారం లెఫ్ట్‌హ్యాండర్స్ డే నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కాసర లక్ష్మీ సరోజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎడమ చేతివాటం పిల్లలు పాల్గొని తమ ప్రతిభా పాటవాలు చూపినట్టు అకడమిక్ డైరెక్టర్ సుభాష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించినట్టు తెలియజేశారు. ఎడమచేతివాటం కలిగిన వారు సాధారణంగా చాలా తెలివితేటలు కలిగి ఉంటారని, గొప్పవారిలో చాలా మంది ఎడమ చేతివాటం కలిగిన వారే అని సరోజారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, సింధూషారెడ్డి, సంగీతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సహ ఉద్యోగుల్లో ప్రత్యేక గుర్తింపు

సహ ఉద్యోగుల్లో నాకు ప్రత్యేక గుర్తింపు కల్పించింది ఎడమ చేత వాటం. రికార్డు వర్క్ ఎడమచేత్తో అంత వేగంగా ఎలా రాయగలుగుతున్నావని ఫ్రెండ్స్ ఆశ్చర్యంగా అడుగుతారు. కాలిక్యులేటర్‌ను కూడా ఎడమ చేత్తోటే వాడతాను. ఇవ వంట పని భోజన వడ్డన, పిల్లలకు జడలు వేయడం ఎడమ చేతివాటమే అప్పుడప్పుడు కుటుంబ సభ్యులు సరదాగా ఆటపట్టిస్తుంటారు.

–మద్దూరి సునీత, సీనియర్ అసిస్టెంట్, పీహెచ్‌సీ, కానూరు



కంప్యూటర్ మౌస్‌తో కొంత ఇబ్బందే

కంప్యూటర్ మౌస్ కదపడానికి కుడి చేయి వాడక తప్పదు. కొంచెం అసౌకర్యంగా చేయి నొప్పిగా కూడా ఉంటుంది. ప్రతి చిన్న పనికి ఎడమ చేతివాటం, వంట కూడా ఎడమ చేత్తోటే చేస్తాను. రికార్డు వర్క్ కూడా ఎడమ చేతి వాటమే. దివ్యాంగురాలనైనా నాకు ఎడమ చేతి వాటం ఎంతో సౌకర్యంగా కూడా ఉంటుంది.

– పి.రత్నకుమారి, మెప్మా కాంట్రాక్ట్ ఉద్యోగి, భీమవరం మున్సిపాలిటీ

చిన్నప్పటి నుంచి అలవాటు



చిన్నప్పటి నుంచి ఎడమ చేతితో రాయడం, పనులు చేయడం అలవాటు. వంటపని, ముగ్గులు వేయడం, ఇలా ప్రతి పనికి ఎడమ చేతి వాటమే అలవాటు. ఏవిధమైన ఇబ్బంది అనిపించదు. చిన్నప్పుడు స్కూల్లో ఎడమచేత్తో చకచకా రాస్తుంటే మిత్రులు ఆశ్చర్యంగా చూసేవారు.

– పాలవెల్లి మంగ, మునిసిపల్ కౌన్సిలర్, భీమవరం

కష్టమైన పనిసైతం..

ఆచంట : వడ్రంగి పనిచేసే ఇతని పేరు చెల్లా సుభాకర్. ఆచంట మండలం కొడమంచిలి గ్రామం. పదో తరగతి వరకూ చదువుకున్న ఇతనిది ఎడమచేతి వాటం. వడ్రంగి పనులన్నీ ఎడమ చేతితోనే చేస్తుంటాడు. ఇంట్లో ఎవరూ ఎడమచేతిని వినియోగించే అలవాటు లేకపోయినా తనకు మాత్రం చిన్నప్పటి నుంచే ఎడమచేతితోనే రాయడం, పనులు చేయడం అలవాటైంది. చదువుకునే రోజుల్లో ఎడమచేతితో అక్షరాలు గుండ్రంగా రాసేవాడినని తెలిపాడు. వడ్రంగి పనులు ఎడమచేతితో చేసినా ఏమాత్రం ఇబ్బంది, అలుపుగాని ఉండదని చెప్పాడు.



ఎడమచేతితో యంత్రం వినియోగించి కర్రను కోస్తున్న సుభాకర్

...నుంచి 5 సంవత్సరాల్లోపు చిన్నా...లు ఉన్నారు. వీరిలో గర్భిణులు, ..., 3 ఏళ్లలోపు చిన్నారులకు ...మినహా మిగిలిన 6 రోజులకు 6 ...పౌష్టికాహారంగా అందిస్తున్నారు. ... ఏళ్లలోపు చిన్నారులకు వారానికి ...డ్లు చొప్పున ఇస్తున్నారు. అయితే ...తం కోడి గుడ్లు పాడైనవే వస్తుండ ...న్నారుల తల్లిదండ్రులు వాటిని ...కు ఆసక్తి చూపడంలేదు. శుక్ర...క పెద హరిజన పేట చిన్నారు...జులకు సరిపడా కోడిగుడ్లు ఒకే ...రు. వాటిని వారు ఉడకబెట్టగా ...డ్లు పాడై దుర్వాసన వెదజల్లడం ...ం కాలువలో పడేసినట్టు మద్ది లక్ష్మి తెలిపారు. అనేకసార్లు పాడైన గుడ్లనే ఇస్తున్నారని లబ్ధిదారులు చెప్పారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు శూన్యం

కోడిగుడ్లు నాణ్యంగా ఉండేలా నెలలో మూడు రంగుల ముద్రగల గుడ్లు పంపిణీ చేస్తున్నారు. అయినా కుళ్లిపోతున్నాయంటే వాటి నిల్వ, నాణ్యతపై అధికారుల్లో అలక్ష్యం ఉందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అలాగే పాడైన గుడ్లు పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్‌పై జిల్లా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో తీరు మారడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కుళ్లిన గుడ్లు స్థానంలో మంచి గుడ్లు వారం మొత్తం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



బిల్లులు నిలుపుదల చేస్తాం

క్లస్టర్ సూపర్‌వైజర్‌ను పంపించి పాడైన కోడిగుడ్లును పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు నిలుపుదల చేస్తాం. తిరిగి ఈ విషయం పునరావృతం కాకుండా కాంట్రాక్టర్‌ను హెచ్చరించి చర్యలు తీసుకుంటాం.

– కేపీవీఎల్ పద్మావతి, సీడీపీవో, గణపవరం



పెదనిండ్రకొలనులో పంపిణీ చేసిన కోడిగుడ్డు కుళ్లిపోయిందని చూపుతున్న మద్ది లక్ష్మి


ఉండి హైస్కూల్‌కు నిండు నూరేళ్లు



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిండు నూరేళ్లు నిండాయి. పాఠశాల ఏర్పాటు చేసి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఏకమై శత వసంతాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1917వ సంవత్సంలో ప్రస్తుత కేంద్ర విమానయాన శాఖ మంత్రి అశోకగజపతిరాజు తండ్రి పీవీజే రాజు చేతులమీదుగా ప్రారంభమైన ఈ పాఠశాలలో 1918లో మొదటి అడ్మిషన్‌తో తరగతులు ప్రారంభం అయ్యాయి. ఎనిమిదెకరాల స్థలంలో స్థాపితమైన ఈ పాఠశాలలో ప్రస్తుతం 715 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారు. 31 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అత్యాధునిక వసతులు, 3 ఎకరాల ఆటస్థలంతో మండలంలోనే ఈ పాఠశాలకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. అమెరికాలో ప్రొఫెసర్‌గా స్థిరపడిన జీవీఎస్ రాజు, ప్రముఖ పారిశ్రామిక వేత్త సిరీస్ సుబ్బరాజు, దివంగత మాజీ మంత్రి కలిదిండి రామచంద్రరాజు(అబ్బాయి రాజు), మాజీ ఎమ్మెల్యే దండుబోయిన పేరయ్య, ఎస్‌వీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ పి.సంజీవరావు తదితర ప్రముఖులు ఈ పాఠశాలలో చదువుకున్నవారేనని హెచ్‌ఎం ఎం.శివరామరాజు చెప్పారు. *– ఉండి*

వరి నాట్లు 94 శాతం పూర్తి

డెల్టాలో 97, మెట్ట ప్రాంతంలో 84 శాతం పూర్తి


జంగారెడ్డిగూడెంలో పొలంలో వేసిన నారు కట్టలు

సాగు విస్తీర్ణం	: 2,36,131 హెక్టార్లు
వరినాట్లు పూర్తయింది	: 2,09,726 హెక్టార్లు
గతేడాది వరి సాగు చేసింది	: 2.30 లక్షల హెక్టార్లు
ఈ ఏడాది అంచనా	: 2.20 లక్షల హెక్టార్లు
నాట్లు పూర్తయింది డెల్టాలో	: 1,62,052 హెక్టార్లు
మెట్టలో	: 47,674 హెక్టార్లు
దిగుబడి అంచనా	: 12 నుంచి 13 లక్షల మెట్రిక్ టన్నులు
మొక్కజొన్న విస్తీర్ణం	: 2918 హెక్టార్లు
సాగు పనులు పూర్తయింది	: 1531 హెక్టార్లు
పత్తి విస్తీర్ణం	: 6,893 హెక్టార్లు
సాగు పనులు పూర్తయింది	: 3,787 హెక్టార్లు

జంగారెడ్డిగూడెం: జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 94 శాతం వరినాట్లు పూర్తయ్యాయి. డెల్టాలో అత్యధికంగా 97 శాతం, మెట్టలో 84 శాతం వరినాట్లు పూర్తయ్యాయి. సాధారణ వరి విస్తార్ణం 2.36 లక్షల హెక్టార్లు కాగా, గతేడాది ఏడాది 2.30 లక్షల హెక్టార్లలో మాత్రమే వరి సాగుచేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 2.09 లక్షల హెక్టార్లలో వరినాట్లు పూర్తయ్యాయి. అయితే 2.20 లక్షల హెక్టార్లలో వరినాట్లు పడతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది సాధారణ విస్తీర్ణం కన్నా తక్కువ. మిగిలిన విస్తీర్ణంలో చేపల చెరువులు తవ్వడమే ఇందుకు కారణం. ఇంకా నాట్లు పడాల్సిన విస్తీర్ణం ఉండటంతో దిగుబడిని పూర్తిస్థాయిలో అధికారులు అంచనా వేయలేకపోతున్నారు. 12 లక్షల నుంచి 13 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి రావచ్చని అంచనా. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మెట్ట ఏరియా ఖరీఫ్‌లో పండే మొక్కజొన్న, పత్తి సేద్యానికి శ్రీకారం చుట్టారు.


జంగారెడ్డిగూడెంలో వరి చేలు

పశ్చిమ డెల్టాకు నీటి విడుదల కుదింపు

38,169 క్యూసెక్కుల వరద సముద్రంలోకి

కొవ్వూరు:జిల్లాలో పశ్చిమ డెల్టా ఆయకట్టుకు నీటి విడుదల కుదించినట్టు అధికారులు తెలిపారు. పశ్చిమ డెల్టా కాలువకి 500 క్యూసెక్కులు తగ్గించి శనివారం సాయంత్రం నుంచి 6,500 క్యూసెక్కుల నీరు విడిచిపెడుతున్నారు. దీనిలో జీ అండ్ వీ కెనాల్‌కి 835, నరసాపురం కాలువకి 1,912, ఉండి కెనాల్‌కి 1,840, ఏలూరు కాలువకి 1,079, అత్తిలి కెనాల్‌కి 512 క్యూసెక్కుల చొప్పున, తూర్పు డెల్టాకు 4,500, సెంట్రల్ డెల్టాకు 2,400, పశ్చిమ డెల్టాకు 6,500 క్యూసెక్కుల చొప్పున సాగునీరు విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు నీటి మట్టం 10.80 అడుగులుగా నమోదైంది. ఆనకట్ట 175 గేట్లలో 90 గేట్లను 0.10 మీటర్లు ఎత్తులేపి 38,169 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెడుతున్నారు.

నేడు డీఎస్సీ 98 జిల్లా క్వాలిఫైడ్ టీచర్స్ సమావేశం

తాడేపల్లిగూడెం (తాలూకా ఆఫీస్ సెంటర్): డీఎస్సీ 98 జిల్లా క్వాలిఫైడ్ టీచర్స్ అత్యవసర సమావేశం తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సాయంత్రం 3 గంటలకు నిర్వహించనున్నట్టు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వై.సుబ్బారాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. క్వాలిఫైడ్స్ అందరూ తమ బయోడేటాలు, మార్కులతో హాజరుకావాలని ఆయన కోరారు.

16న టెన్నికాయిట్ జట్ల ఎంపిక

ఏలూరు రూరల్ : అండర్–14 బాలబాలికల జిల్లా టెన్నికాయిట్ జట్ల ఎంపిక ఈ నెల 16న నిర్వహించనున్నట్టు టెన్నికాయిట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యూఎస్ రాంప్రసాద్, ఎస్వీ తిరుమలరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏలూరు సెయింట్ థెరిస్సా ఇంటర్ కళాశాల ఆవరణలో మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, పాల్గొనే వారు 01.04.2003 తర్వాత పుట్టిన వారై ఉండాలని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం ఆర్గనైజింగ్ కార్యదర్శి కట్టా నాగేశ్వరరావు ఫోన్ నంబర్ 94907 44750లో సంప్రదించాలని కోరారు.

14 ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

ఏలూరు రూరల్ : ఫుట్‌బాల్ సబ్ జూనియర్ బాలుర జిల్లా జట్టు ఎంపిక ఈ నెల 14న నిర్వహించనున్నట్టు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బెల్లకొండ సుబ్బారావు తెలిపారు. ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభిస్తామని, పాల్గొనేవారు 01.01.2003 నుంచి 31.12.2004 మధ్య పుట్టినవారై ఉండాలని పేర్కొన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఈ నెల 21 నుంచి 23 వరకూ అనంతపురంలో జరిగే అంతర జిల్లాల ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మరింత సమాచారం కోసం ఫోన్ నంబర్ 94906 61213లో సంప్రదించాలని కోరారు.

స్వతంత్ర పాఠశాలల యోచన సరికాదు

ఉపసంహరణకు ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్

ఏలూరు (ఆర్ఆర్‌పేట) :

విద్యా రంగంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల దోపిడీని చట్టబద్ధం చేయడానికి ఉపకరించే స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం–2017ను ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన ఏపీటీఎఫ్ జిల్లా సబ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలని, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులు, మున్సిపల్ ఉపాధ్యాయులను ఉమ్మడి సర్వీసు రూల్స్ పరిధిలోకి తీసుకురావాలని, ఈ నిబంధనల అమలుకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజగోపాల్ మాట్లాడుతూ పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీఎన్వీ ప్రసాదరావు మాట్లాడుతూ జూనియర్ కళాశాలల అధ్యాపకులుగా స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులకు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బీపీ సాల్మన్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు బి.రెడ్డి దొర, కె.లేవి డి.రూఫస్, షేక్ రంగావలి, కె.సతీష్, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరప్రసాద్

ఆ చట్టంతో పాఠశాల విద్య నిర్వీర్యం

తాడేపల్లిగూడెం (తాలూకా ఆఫీస్ సెంటర్):

పాఠశాల విద్యను నిర్వీర్యం చేసే, కార్పొరేట్ పాఠశాలలకు అనుకూలమైన స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం–2017ను ఉపసంహరించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా శాఖ అధ్యక్షుడు పి.జయకర్ అధ్యక్షతన స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో డిటెన్షన్ విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని, దీంతో ఎస్సీ, ఎస్టీ బాలికల డ్రాపవుట్స్ పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మునిసిపల్ టీచర్ల సమస్యలపై ఈ నెల 17న ఫ్యాప్టో ఆధ్వర్యంలో డీఎంఏ వద్ద రాష్ట్ర స్థాయి ధర్నా చేస్తామన్నారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీ మూర్తి మాట్లాడుతూ బదిలీల్లో 50 శాతం నియమాన్ని సడలించి బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ బకాయిలు చెల్లించాలన్నారు. గౌరవాధ్యక్షుడు ఎం.రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు బి.సుభాషిణి, జిల్లా కార్యదర్శులు ఎంవీ శ్యాంబాబు, ఏకేవీ రామభద్రం, పి.శివప్రసాద్, పి.విష్ణు మూర్తి, ఎ.విక్టర్, ఈ శివశంకర్, కె.హరిప్రియ, ఐ.రాంబాబు, రాష్ట్ర కౌన్సిలర్స్ టిజె జయకుమార్, ఎస్.రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న షేక్ సాబ్జీ

స్వాతంత్య్ర వేడుకలకు దూరంగా ఉండండి

గోపాలపురం : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు మాల సంఘాలు దూరంగా ఉండాలని మాలమహాసభ జాతీయ కన్వీనర్ బొంతా శ్యాం రవిప్రకాష్ పిలుపునిచ్చారు. మండలంలోని గుడ్డిగూడెంలో జిల్లా అధ్యక్షులు దొడ్డి వెంకటేశ్వర్లు నివాసంలో శనివారం నిర్వహించిన మాలల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చి 70 ఏళ్లు కావస్తున్నప్పటికీ దళితులపై దాడులు, భూసంరక్షణ పేరుతో దళితులను హత్యలు చేస్తునే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రాలో టీడీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి దళితులపై హత్యాకాండ ఎక్కువైందని తెలిపారు. దొడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాన్ని నిలబెడితే అభ్యంతరాలు వ్యక్తం చేసి దళితులను గ్రామ బహిష్కరణ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం గరగపర్రు దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాకే రామకృష్ణ, కంచుమర్తి సుబ్బారావు, పెదపాటి రవి, పెనుమాల శ్రీను పాల్గొన్నారు.

మొక్కలు వేలల్లో.. లెక్కలు లక్షల్లో

- వనం- మనంలో అధికారుల మాయాజాలం
- చాలా చోట్ల పెంచకుండానే పెంచినట్లు రికార్డులు
- పెంచినవి కూడా ఎండిపోయిన వైనం
- సాక్షి కథనంతో లెక్కలు మార్చే పనిలో అధికారులు
- కూలీలకు అందని జీతాలు
- నర్సరీలలో అక్రమాల బాగోతం

సాక్షి ప్రతినిధి, ఏలూరు:

పర్యావరణ పరిరక్షణలో భాగంగా సామాజిక వన విభాగం, అటవీశాఖ టెరిటోరియల్ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో నర్సరీలను ఎంపిక చేసి వాటి ద్వారా మొక్కలు పెంచేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలను పెంచాలి. కాని చాలా చోట్ల నర్సరీలో నిర్దేశించిన సంఖ్యలో మొక్కలు పెంచలేదు. లక్షల్లో మొక్కలు పెంచినట్లు రికార్డులు చూపించి, కేవలం వేలల్లో మొక్కలు పెంచి నిధులు స్వాహా చేశారు. వాస్తవానికి అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల నుండి పంపిణీ చేస్తున్న మొక్కలు గ్రామస్థాయిలో రోడ్ల వెంబడి, చెరువు, కాలువల గట్లపైనా, ఇంటి పరిసరాల్లో పెంచాల్సి ఉంటుంది. అయితే అధికారులు పంపిణీ చేశామని పేర్కొంటున్న వేలాది మొక్కలను ఎక్కడా పాతారో కనిపించడం లేదు. ఒక వేళ పాతినా అవి బతికున్నాయో లేదో కూడా తెలియదు. మొక్కల పంపిణీలోనే అసలు మాయాజాలాన్ని ఆ శాఖ అధికారులు ప్రదర్శిస్తున్నారు. దీంతో కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయ్యింది. అటవీశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలకు మొక్కలు పంపిణీ చేశామని చెబుతున్నా, అవి పాఠశాలలకు చేరలేదు. అటవీశాఖ చెబుతున్న లెక్కలకు గ్రామస్థాయిలో జరుగుతున్న తంతుకు పొంతన కుదరడం లేదు. అటవీశాఖ అధికారులు తాము పాఠశాలలకు, పంచాయితీలకు ఇచ్చామని చెబుతున్నా అవి ఎంతమేరకు బతికాయో అనే దానిపై పర్యవేక్షణ లేకపోవడంతో ఈ మొక్కల పంపిణీ వ్యవహారం గోల్‌మాల్‌గా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇది అధికారులకు కాసుల కురిపించే వనంగా మారడంతో, చడీచప్పుడు కాకుండా వ్యవహారాన్ని చక్కబెట్టుకున్నారు. నర్సరీలు పెంపకంలో భాగంగా ఉండి నియోజకవర్గంలో ఉండి, కాళ్ళ, పాలకోడేరు, మండలాల్లో నర్సిరీలు పెంచలేదు. తూర్పు గోదావరి జిల్లా కడియం నుండి మొక్కలను తెచ్చి నాటినట్లు ఎంపీడీవో వి రెడ్డియ్య తెలిపారు. ఆకివీడు మండలంలో పెంచిన నర్సరీలు అధికారులు ఎక్కువ లెక్కలు చూపుతున్నా వాస్తవానికి చాలా తక్కువ మొక్కలు నర్సరీలో పెంచి వర్షపు నీటిలో మునిగిన కారణంగా మొక్కలు చనిపోయినట్లు చెప్పుకొస్తున్నారు. ఇక జంగారెడ్డిగూడెం సామాజిక వనం ఆధ్వర్యంలో 32 లక్షల మొక్కలను పెంచినట్లు చెబుతున్నా, లక్ష మొక్కలు కూడా పంపిణీ కాలేదు. ఈ రేంజ్ పరిధిలో 15 నర్సరీలు ఏర్పాటు చేశారు. అలాగే ఏలూరు రేంజ్ పరిధిలో 19 లక్షల మొక్కలు 10 నర్సరీల ద్వారా పెంచినా, ఇక్కడ కూడా 2 లక్షల మొక్కలకు మించి పంపిణీ చేయలేదు. తీరా చూస్తే మిగిలిన మొక్కల సంఖ్య లెక్కలో చూపినట్లుగా నర్సరీల్లో కనిపించడం లేదు.


జీలుగుమిల్లిలో ఎండిపోయిన నర్సరీ


కొణితివాడలో దెబ్బతిన్న నర్సరీ

అధికారులకు కాసులు.. కూలీలకు పస్తులు

ఈ మొక్కల పంపిణీ వ్యవహారంలో అధికారులకు కాసులు కురుస్తుంటే వీటిపై ఆధారపడిన కూలీలకు మాత్రం పస్తులు ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు మెటీరియల్ కాంపోనెంట్, కంటింజెంట్ కాంపోనెంట్ కింద నిధులను తమకు అనుకూలమైన వ్యక్తుల ఖాతాల్లో జమచేసుకుని డ్రా చేసేసుకోగా, కూలీలకు నేటికీ జీతాలు అందలేదు. కూలీల డబ్బులు కూడా వేరే జాబ్‌కార్డు చూపించి వారి ఖాతాలో జమచేసి అధికారులు, సిబ్బంది కుమ్మక్కై స్వాహా చేసినట్లు తెలిసింది. ఆరు నెలల నుంచి ఏడాది కాలంగా పనిచేస్తున్నా కూలీలకు నేటికీ సొమ్ములు ఇవ్వకపోవటంతో గగ్గోలు పెడుతున్నారు. కూలి డబ్బులు మీ ఖాతాల్లో జమవుతాయని మేస్త్రి, అటవీశాఖాధికారులు చెప్పే మాటలు విని విసిగిపోయామని కూలీలు వాపోతున్నారు. నరసాపురం ప్రాంతంలో పెంచిన నర్సరీలకు కూలీలకు ఇవ్వాల్సిన జీతాలకు సంబంధించి చింతపూడిలో కొంతమంది జాబ్‌కార్డులు సంపాదించి వారి ఖాతాల్లో కూలీల వేతనాలు జమచేసి స్వాహా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెరవలి మండలం కాకరపర్రు నర్సరీలో పనిచేస్తున్న కాపకా సూర్యనారాయణ మాట్లాడుతూ ఏడాది నుంచి సొమ్ములు రావటంలేదని దీంతో కూలీలు పనికి రావటంలేదని తెలిపారు. ఇక్కడ పనిచేసిన 200 మంది కూలీలకు సొమ్ములు ఇవ్వవలసి ఉందని చెప్పారు.

పరిహారం.. పరిహాసం

- రోడ్డుకు ఆనుకున్న భూములు లోపల ఉన్నట్టు నమోదు
- ప్రభుత్వం నిర్ణయించిన ధర సగానికి తగ్గింపు
- ఒకే సర్వే నెంబరు రెండు విధాలుగా పరిహారం


సూర్యనారాయణపురంలో రోడ్డును అనుకుని సేకరించిన భూమి,


గుండుగొలను-కొవ్వూరు రోడ్డు

దేవరపల్లి: గుండుగొలను–కొవ్వూరు రోడ్డు విస్తరణకు సేకరించిన భూములకు పరిహారం మంజూరులో అనేక లోపాలు చోటు చేసుకున్నాయి. రోడ్డును ఆనుకుని ఉన్న భూములను లోపల ఉన్నట్టుగా నమోదు చేసి తక్కువ నష్టపరిహారం ఇస్తున్నారు. ఈ భూములకు ప్రస్తుత మార్కెట్ విలువ రూ.50 నుంచి రూ.60 లక్షల వరకు ధర పలుకుతోంది. అయితే ప్రభుత్వం రోడ్డుకు ఆనుకుని ఉన్న భూములకు రూ.15 లక్షలు, లోపల భూములకు రూ.8 లక్షలు చొప్పున రైతు బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు రైతులు చెబుతున్నారు. దేవరపల్లి మండలం సూర్యనారాయణపురంలో సుమారు 50 మంది రైతులకు చెందిన భూములు, పొగాకు బ్యారన్లు, పశువుల షెడ్లు, గృహాలు పోతున్నాయి. దేవరపల్లి మండలంలో పుట్టా పాపారావుకు చెందిన గృహం పోతుంది.

1100 ఎకరాల సేకరణ

గుండుగొలను–కొవ్వూరు రోడ్డు విస్తరణకు ఉంగుటూరు, భీమడోలు, ద్వారకాతిరుమల, నల్లజర్ల, దేవరపల్లి, చాగల్లు, కొవ్వూరు మండలాల్లో దాదాపు 2000 మంది రైతుల నుంచి ప్రభుత్వం 1100 ఎకరాల భూములను సేకరించింది. రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం రెండున్నర రెట్లు పెంచి రైతుల బ్యాంక్ ఖాతాలకు ప్రభుత్వం పరిహారం జమ చేసింది. కొందరు రైతులు ఈ పరిహారాన్ని నాలుగు రెట్లు ఇవ్వాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దేవరపల్లి మండలంలో ఎక్కువ భూములు పోతున్నాయి. దాదాపు 450 ఎకరాలను అధికారులు సేకరించినట్లు భూ నిర్వాసిత రైతు సంఘం నాయకుడు, న్యాయవాది కేశిరాజు రాజ్‌కుమార్ తెలిపారు.

పరిహారం సగానికి తగ్గించారు



నా తల్లి సుబ్బలక్ష్మికి రోడ్డుకు ఆనుకుని సర్వే నెంబర్ 273/3లో 51 సెంట్లు భూమి ఉంది. ఇందులో 25 సెంట్లు రోడ్డు విస్తరణకు ప్రభుత్వం తీసుకుంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎకరాకు రూ.15 లక్షలు చెల్లించాల్సి ఉండగా లోపల భూమిగా నమోదు చేసి రూ.8 లక్షలు చొప్పున పరిహారం ఇస్తామంటున్నారు. ఈ భూమి సరిహద్దున ఉన్న భూములకు ఎకరాకు రూ.15 లక్షలు చొప్పు చెల్లించారు.

– పుట్టా హరిప్రసాద్, రైతు, సూర్యనారాయణపురం

గజాల్లెక్కన లెక్కించాలి



రోడ్డు విస్తరణలో నా నివాస భవనం పూర్తిగా పోతుంది. దీని విలువ రూ.40 లక్షలు. కొవ్వూరు ఆర్డీఓ కార్యాలయం నుంచి నోటీసు ఇచ్చారు. ఇందులో పరిహార ఆదాయ పన్ను కింద రూ.1.70 లక్షలు చెల్లించాలని పేర్కొన్నారు. ఉన్న ఆస్తి పోతుంటే ఆదాయపు పన్ను వేయడం దారుణం. నివాస గృహానికి గజాల లెక్కన పరిహారం ఇవ్వవాల్సి ఉండగా, పొలంగా పరిగణించి ఎకరాకు రూ.15 లక్షలు చొప్పున ఇస్తున్నారు. విషయం అధికారులకు తెలిసినా న్యాయమైన పరిహారం ఇవ్వడంలేదు.

– పుట్టా పాపారావు, నిర్వాసితుడు, సూర్యనారాయణపురం

అధికారుల తప్పిదం



భూముల నమోదులో అధికారులు తప్పిదం చేశారు. రోడ్డును ఆనుకుని ఉన్న భూములు లోపలివిగా నమోదు చేయడం వల్ల తక్కువ నష్టపరిహారం వస్తోంది. దీనిపై అధికారులను ప్రశ్నించినా సరియైన సమాధానం లేదు. చుట్టు పక్కల భూములకు రూ.15 లక్షలు చొప్పున ఇచ్చిన ప్రభుత్వం తమ భూమికి రూ.8 లక్షలు చొప్పున చెల్లిస్తున్నారు. నాకు అన్యాయం జరుగుతోంది.

– పుట్టా ప్రసాద్, రైతు, సూర్యనారాయణపురం

సాంకేతిక లోపం మాకు శాపం



రోడ్డు విస్తరణలో మూడు పొగాకు బ్యారన్లు, ఎనిమిది సెంట్ల స్థలం పోతుంది. నష్టపరిహారం రూ.9 లక్షలు ఇస్తున్నట్లు అధికారులు నోటీసు ఇచ్చారు. నా పేరున 58 సెంట్లు ఇంటి స్థలం ఉండగా ఆన్‌లైన్‌లో లేక పోవడం వల్ల పరిహారం ఇవ్వనంటున్నారు. సాంకేతిక లోపం తనకు శాపంగా మారింది. న్యాయమైన పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి.

– కవులూరి సుబ్బారావు, రైతు, సూర్యనారాయణపురం

ప్రగతి నివేదికతో హాజరుకండి

కొవ్వూరు: కొవ్వూరులో ఈనెల 15న నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అధికారులు మూడేళ్ల ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆర్డీఓ బి.శ్రీనివాసరావు ఆదేశించారు. తన కార్యాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలోని సంస్కృత పాఠశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. రాబోయే రెండేళ్లలో లక్ష్యాలు వెల్లడించాలని సూచించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాప్రతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. పొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కేఎస్ జవహర్ చేతులు మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని, అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారని వివరించారు. వివిధ శాఖలకు చెందిన శకటాలను ప్రదర్శించనున్నట్టు చెప్పారు. సమావేశంలో ఆర్అండ్‌బీ డీఈఈ ఎ.శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సీహెచ్ రమేష్, విద్యుత్ శాఖ ఏడీఈ ఎం.కృష్ణ నాయక్, ఐసీడీఎస్ పీడ వైబీటీ సుందరి, మునిసిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, తహసీల్దార్లు కె.విజయ్‌కుమార్, ఎం.మెరికమ్మ, ఎంపీడీవోలు ఎ.రాము, కె.పురుషోత్తం, జి.జ్యోతిర్మయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ



ఏలూరు అర్బన్: పోలీసుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ అన్నారు. శనివారం ఆయన పోలీసు క్వార్టర్లు, ఆసుపత్రి, కో ఆపరేటివ్ స్టోర్స్, క్యాంటీన్, గ్యాస్ గోడౌన్‌లను పరిశీలించారు. విధులలో నిత్యం బిజీగా ఉండే పోలీసులకు తమ కుటుంబాల పట్ల శ్రద్ధపెట్టడం దాదాపు అసాధ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని వెల్లడించారు. ఆయన వెంట ఏఆర్ అడిషనల్ ఎం.మహేష్ కుమార్, డీఎస్పీ బి.చంద్రశేఖర్, ఆర్ఐ వెంకట్రావ్, పోలీసుల అధికారుల సంఘం అధ్యక్షులు కె.నాగరాజు ఉన్నారు.

పేరు గొప్ప.. ఊరు దిబ్బ..



రోగులతో కిటకిటలాడుతున్న పెనుమంట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



పీహెచ్‌సీ నూతన భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం

- పెనుమంట్ర పీహెచ్‌సీ దుస్థితి
- నూతన భవన నిర్మాణానికి అభివృద్ధి కమిటీ చైర్మన్, దాతల చొరవ
- నిధులు విడుదల చేయని ప్రభుత్వం

పెనుమంట్ర :

పేరు గొప్ప ఊరు దిబ్బ.. అనే సామెత పెనుమంట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అతికినట్టు సరిపోతుంది. పలు వైద్య సేవల్లో ఈ పీహెచ్‌సీ ముందంజలో ఉంది. ఇక్కడి వైద్యసేవలు గ్రామాలు, మండలం దాటి ఆదరణ పొందాయి. నిత్యం రోగులతో కిటకిటాడుతుంటుంది. అక్కడ వైద్యం ఎంత బాగున్నా ఇక్కడకు వచ్చిన రోగులకు కనీసం కూర్చోడానికి కూడా స్థలం లేని దుస్థితి. ప్రస్తుతం ఉన్న భవనం పైన పటారం లోన లోటారం అన్నట్టుగా ఉంది. సిబ్బందికే ఇక్కడ సరైన గదులు లేవు. ఇక రోగుల ఇబ్బంది గురించి చెప్పనక్కర్లేదు. శిథిలమౌతున్న గదుల్లోనే చాలిచాలని బెడ్స్‌తో సిబ్బంది, రోగులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో విద్యుత్ వైరింగ్ మొత్తం ధ్వంసమైంది. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని హడలిపోతున్నారు. ప్రహరీ కూలిపోయింది. ఈపరిస్థితుల్లో కొత్త భవన నిర్మాణం అత్యవసరమని, ఇందుకోసం ప్రసుత్త ఆసుపత్రి పక్కనే స్థలం కూడా కేటాయించి తీర్మానాలు చేశారు. అలాగే మూడేళ్లుగా ప్రభుత్వ నిధుల కోసం వేచి చూస్తూనే ఉన్నారు.

పీహెచ్‌సీ అభివృద్ధికి పాడుపడుతున్న కమిటీ చైర్మన్

పెనుమంట్రలోని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీకి ప్రస్తుతం చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కర్రి సుబ్బారెడ్డి గతంలో సర్పంచ్ తదితర పదవుల్లోనూ ఉన్నారు. అభివృద్ధి కమిటీ చైర్మన్ పదవికి కూడా పూర్తిస్థాయిలో సమయం కేటాయిస్తూ నిత్యం ఆసుపత్రి ప్రాంగణంలోనే కనిపిస్తుంటారు. ఆసుపత్రి సిబ్బంది, రోగులకు అందుబాటులో ఉంటున్నారు. వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఆసుపత్రిని అన్నివిధాల అభివృద్ధి పరచాలనే తపనతో ముందుకు సాగుతున్నారు. కొత్త భవనం నిర్మాణానికి ప్రభుత్వ నిధుల మంజూరుకు ప్రయత్నిస్తున్నారు. ఈక్రమంలో తన సొంత నిధులు రూ.5 లక్షలు ఆస్పత్రి భవన నిర్మాణానికి ప్రజా విరాళం పేరిట ప్రకటించారు. అంతేకాక తన స్నేహితుల ద్వారా మరో రూ.5 లక్షల విరాళం సొమ్మును కూడా సిద్ధం చేశారు.

ప్రభుత్వ నిధుల కోసం వేచి చూస్తున్నాం



జిల్లాలో పెనుమంట్ర పీహెచ్‌సీ ప్రజారోగ్య పరిరక్షణలో దాదాపు ప్రథమ స్థానంలో ఉంది. ఇక్కడ సిబ్బంది అత్యధిక రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. ఈ పీహెచ్‌సీ పనితీరుపై ఎన్నో ప్రశంసలు కురిపిస్తున్నారు. కాని ఆసుపత్రికి వస్తున్న రోగులకు మౌలిక సదుపాయాల కల్పనకు మాత్రం నిధులు విడుదల చేయడంలేదు. అందుకనే ప్రజావిరాళం పేరిట నాతోపాటు కొందరు దాతలను కూడా సిద్ధం చేశాను. ఇప్పటికైనా ప్రజల అవసరాలను గుర్తించి నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని వేడుకుంటున్నాము.

– కర్రి సుబ్బారెడ్డి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్, పెనుమంట్ర

ఎంపీపీ దంపతులకు అరుదైన కానుక



ఎంపీపీ వాణి, పెద్దిరాజు దంపతులకు అరుదైన కానుక అందజేస్తున్న విజయమోహన్

పోడూరు : పోడూరు ఎంపీపీ గుంటూరి వాణి, వైఎస్ఆర్ సీపీ నేత గుంటూరి పెద్దిరాజు దంపతులకు నరసాపురానికి చెందిన సూక్ష్మ చిత్రకారుడు కొప్పినీడి విజయమోహన్ అరుదైన కానుక అందజేశారు. ఎంపీపీ వాణి, ఆమె భర్త పెద్దిరాజు దంపతుల ముఖచిత్రాలను బియ్యపు గింజలపై చిత్రించారు. కొమ్ముచిక్కాలలో శనివారం ఎంపీపీ దంపతులను కలసి విజయమోహన్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వాణి, పెద్దిరాజు మాట్లాడుతూ సూక్ష్మచిత్రాలు గీయడంలో విజయమోహన్‌కు అద్భుతమైన నైపుణ్యం ఉందని ప్రశంసించారు. ఇటువంటి అరుదైన కళాకారులను ప్రభుత్వం కూడా ప్రోత్సహించాలన్నారు.

క్రీస్తు లూథరన్ దేవాలయం ప్రారంభం

యలమంచిలి : ఏనుగువానిలంక గ్రామంలోని కొత్త హరిజనపేటలో నూతనంగా నిర్మించిన క్రీస్తు లూథరన్ దేవాలయాన్ని శనివారం గుంటూరు మోడరేటర్ బిషప్ మోస్ట్ రెవరెండ్ కేఎఫ్ పరదేశిబాబు ప్రారంభించారు. దేవుడి రాజ్యంలో ప్రతి ఒక్కరూ ఆశీర్వచనాలు పొందాలంటే ముందుగా అందరికీ ఒక గూడు ఉండాలన్నారు. దేవదేవుడి కృపతో ఏనుగువానిలంకలో సౌకర్యంగా క్రీస్తు ఆలయం నిర్మించుకోవడంతో అందరికీ మంచి జరుగుతుందని చెప్పారు. ఎవరైతే దేవుడి ఆశీర్వాదం పొందాలని కోరుకుంటారో వారు ముందుగా ఏసుక్రీస్తును మనస్ఫూర్తిగా నమ్మాలన్నారు. క్రీస్తు రాజ్య స్థాపనకు ప్రతి విశ్వాసి కృషి చేయాలని కోరారు. జిల్లా సెనడు బిషప్ ఎంఏఎస్ మార్టిన్స్, ఉపాధ్యక్షుడు రెవరెండ్ కె.విజయరాజు పెద్ద సంఖ్యలో పాస్టర్లు పాల్గొన్నారు. చర్చి ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన వెంట సర్పంచ్ పాలపర్తి కుమారరత్నం, సొసైటీ అధ్యక్షుడు నారిన సత్తిబాబు, పాలూరి రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

నేడు దాసాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



స్వామి విగ్రహానికి క్షీరాధివాసం చేస్తున్న దృశ్యం

ఆచంట : ప్రసిద్ధ ఆచంటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శిథిలావస్థకు చేరిన దాసాంజనేయస్వామి ఉపఆలయాన్ని పునర్నిర్మించారు. గ్రామానికి చెందిన ఆదర్శ రైతు నెక్కంటి సుబ్బారావు దంపతులు ఆలయాన్ని పునర్నిర్మించారు. ఆదివారం ఉదయం 9.10 గంటలకు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఆగమ ప్రతిష్ఠాపనాచార్యులు దేవులపల్లి కృష్ణమూర్తిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ గొడవర్తి సూర్యకృష్ణభగవాన్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విగ్రహాకికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షీరాధివాసం, జలాధివాసం, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ మండల సర్వసభ్య సమావేశం

పెనుమంట్ర : టీడీపీ పెనుమంట్ర మండల సర్వసభ్య సమావేశం ఆదివారం మల్లిపూడిలో నిర్వహించనున్నట్టు పార్టీ మండల అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద కల్యాణ మండపంలో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని చెప్పారు. పార్టీ నాయకులు కార్యకర్తల తప్పక హాజరు కావాలని కోరారు.

14న ఆల్‌నైట్ ప్రేయర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్‌ఖన్నా

పాలకొల్లు టౌన్: భారతదేశానికి శత్రు దేశాలు, ఉగ్రవాదుల కారణంగా ఏ విధమైన ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడదని కోరుతూ ఈ నెల 14న రాత్రి 7 గంటలకు పాలకొల్లు ఏఎంసీ ఆవరణలో సర్వోన్నతునితో సంపూర్ణ రాత్రి (ఆల్‌నైట్ ప్రేయర్) కార్యక్రమం తలపెట్టినట్టు పసుపులేటి రాజేష్ ఖన్నా తెలిపారు. ఏఎంసీ ఆవరణలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 500 మంది దైవజనులు దేశ రక్షణ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేస్తారన్నారు. 14న రాత్రి 7 గంటల నుంచి 15న ఉదయం 6 గంటల వరకు ఈ ప్రార్థనలు జరుగుతాయన్నారు. సుప్రసిద్ధ గాయకుడు బ్రదర్ హనోక్ ఉజ్జీవ గీతాలు ఆలపిస్తారని, పాస్టర్ జి.దేవరాజు ఆత్మీయ సందేశమందిస్తారని పేర్కొన్నారు. ముందుగా సభలు విజయవంతమవ్వాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విలేకరుల సమావేశంలో రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ ఇల్లూరి సెయింట్‌పాల్ పాల్గొన్నారు.

నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

పాలకొల్లు అర్బన్: వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బీవీఆర్‌ఎం మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హెల్ప్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు వాకర్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తటవర్తి సుధాకర్, షేక్ పీర్ సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసీడీ, 2డీఎకో స్కానింగ్ ఉచితంగా చేస్తామన్నారు. అలాగే ఆర్‌ఆర్ లయన్స్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

వెండితెర



ఆచంట	
కల్యాణచక్రవర్తి	: లై
పెనుగొండ	
మినర్వా	: జయ జానకి నాయక
వల్లూరు	
విజయకృష్ణ	: జయ జానకి నాయక
పాలకొల్లు	
గీతా అన్నపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
మారుతి	: లై
దాసరి మినీ	: దువ్వాడ జగన్నాథం
శ్రీనివాస డీలక్స్	: జయ జానకి నాయక
శ్రీనివాస మినీ	: నిన్ను కోరి
శ్రీనివాస డీటీఎస్	: గ్రీన్‌కార్డు
తణుకు	
శ్రీలక్ష్మి	: జయ జానకి నాయక
మినీ లక్ష్మి	: లై
నరేంద్ర	: నేనేరాజు నేనే మంత్రి
మినీ నరేంద్ర	: నేనేరాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
ప్రత్యూష	: ఫిదా, లై
శ్రీ చిత్ర	: గౌతమ్ నంద
అత్తిలి	
వెంకట్రామా	: ఫిదా
కనకదుర్గ	: నక్షత్ర

సాక్షి
పశ్చిమగోదావరి | ఆదివారం | ఆగస్టు | 13 | 2017

Portal Updates:
www.sakshieducation.com
➔ Intelligence Bureau ACIO Material, Solved Papers & Online Tests
➔ Second Phase Web Counseling for MBBS/BDS Courses at KNRUHS
➔ UIIC Assistants Notification Details, Material, & Online Tests

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్వునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజెనిస్

2. భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3. అవిశ్వాస తీర్మానంపై సభ్యులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4. 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5. దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6. ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7. 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) పైవేవీకావు

8. రాజకీయ పార్టీలు జారీ చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9. ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

10. యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

11. 'మెయిడ్ ఇన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒకసారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

12. ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

13. పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసీజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

14. కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 50 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

15. 'బఫర్ స్టేట్' అంటే..?
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

16. రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

17. ఫ్రెంచ్ భాషా పదం 'లేజాఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

18. 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫాక్టో లా

19. దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

20. 'అసైలమ్' అంటే..?
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

21. ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ -20(2) పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

22. ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

23. లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

24. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

25. ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కించుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

26. అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' (Aristocracy) అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

27. ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్‌క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

28. భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

29. ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాస్
2) హెన్రీ -XIV క్లాస్
3) హెన్రీ -XX క్లాస్
4) హెన్రీ -XVI క్లాస్

30. రాష్ట్రపతి అధికారమైన 'సమన్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

31. 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

32. 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

33. రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

34. ఆర్టికల్ - 123 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

35. న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) అల్ట్రా వైరస్

36. 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసీజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

37. శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

38. ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ నియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్విభజించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్పాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

39. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

40. 'ఫిలిబస్టర్' అంటే?
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

41. పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెడీటన్ 4) యాక్సెప్టెన్సీ

42. 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురేటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్‌నెస్ 4) క్లోజర్

43. 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

44. 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర (Iron curtain) ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 4) విన్‌స్టన్ చర్చిల్

45. 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

46. అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతి కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

47. 'రాజ్యాంగబద్ధతావాదా'నికి (Constitutionalism) సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైనవే

48. 'పునరాయనం' (రీకాల్) అంటే?
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

49. 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనే ఏ రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

50. 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 4	7) 3	8) 1	9) 2	10) 1
11) 3	12) 2	13) 4	14) 2	15) 3
16) 2	17) 2	18) 1	19) 4	20) 3
21) 2	22) 2	23) 1	24) 1	25) 4
26) 1	27) 2	28) 4	29) 1	30) 3
31) 2	32) 4	33) 2	34) 2	35) 1
36) 4	37) 3	38) 2	39) 1	40) 3
41) 2	42) 2	43) 3	44) 4	45) 1
46) 4	47) 4	48) 4	49) 1	50) 3

2017 ICC Women's World Cup Winner?



N. Vijayender Reddy
Subject expert
Hyderabad

GENERAL AWARENESS

1. Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
1) Nicola Blackwood
2) Jill Black 3) Brenda Hale
4) Amber Rudd
5) Luciana Berger

2. Which country won the women's cricket world cup in July 2017?
1) Australia 2) England
3) India 4) South Africa
5) New Zealand

3. The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
1) April 27 2) May 27
3) June 27 4) July 27
5) August 27

4. Dorgria Kondh tribe is in the news recently. These people live in:
1) Rajasthan 2) Jharkhand
3) Chhattisgarh
4) Odisha 5) West Bengal

5. Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
1) Bhopal 2) Gandhinagar
3) Lucknow 4) Ranchi
5) Agra

6. Which of the following companies has acquired eBay India?
1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

8. Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



BANK
POs, Clerks & Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

29. Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

32. Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

37. Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes

38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.



నాన్నా చెప్పవా?

శిలాజాలు ఎలా రూపొందుతాయి?

డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా



లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండంలోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాత్రం జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

గుర్తించండి

కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


raft	d	q	s	m	l	a	p	w	z
palm	e	r	h	z	i	r	l	t	s
jewel	c	i	o	l	c	e	j	n	w
shovel	a	t	v	e	o	g	s	a	o
ginger	l	f	e	w	t	n	h	h	i
oyster	k	a	l	e	n	i	z	p	q
necklace	c	r	l	j	s	g	b	e	y
elephant	e	o	y	s	t	e	r	l	z
	n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?

1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది




అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య

50,000



కనుక్కోండి




కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.

ఔనా


ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి



కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.



కనుక్కోండి జవాబు: 3

నేడు తాడేపల్లిగూడెంలో రేలంగి జయంత్యుత్సవం

- కుటుంబ సభ్యుల సమక్షంలో వేడుక
- హాజరుకానున్న ప్రముఖులు



రేలంగి కుటుంబ సభ్యులు

తాడేపల్లిగూడెం: నవ్వుల రేడు రేలంగి జయంతి ఉత్సవాలకు బీవీఆర్ కళాకేంద్రం ముస్తాబైంది. చాలా కాలం తర్వాత రేలంగి జయంతి కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెంలో నిర్వహిస్తున్నారు. రేలంగి కల్చరల్ అసోసియేషన్ పేరిట 1979 ప్రాంతంలో ఇక్కడ కార్యక్రమాలు కొన్నేళ్లు కొనసాగాయి. రేలంగి గురించి నేటి తరాలకు కూడా తెలియచేయాలనే ప్రయత్నంలో భాగంగా దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు చొరవ తీసుకున్నారు. ధవళ సత్యం కళామిత్రమండలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక వ్యవహారాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో హాస్య నటచక్రవర్తి జయంతి ఉత్సవాలను ఆదివారం సాయంత్రం బీవీఆర్ కళాకేంద్రంలో నిర్వహించనున్నారు. దీనికి పీఎంఆర్ ట్రస్టు సహకారం అందిస్తోంది. ప్రముఖ సినీ దర్శకుడు ధవళ సత్యం, రేలంగి నరసింహారావు, నర్సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు, మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసు, బీవీఆర్ కళాకేంద్రం వ్యవస్థాపకుడు బుద్దాల రామారావు, ధవళ సత్యం కళామిత్రమండలి కార్యదర్శి కాళ్ల నారాయణరావు కార్యక్రమానికి హాజరు కానున్నారు. రేలంగి కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్నారు. రేలంగిపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందచేయనున్నారు.

నేడు బేస్‌బాల్ జూనియర్ జట్ల ఎంపిక

పెదవేగి రూరల్: పెదవేగి గురుకులంలో బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక ఆదివారం నిర్వహించనున్నట్టు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.అచ్యుతరావు, కార్యదర్శి కె.రంగారావులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సబ్ జూనియర్ బేస్‌బాల్ బాలుర, బాలికల జట్ల ఎంపిక ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని చెప్పారు. ఆసక్తిగల వారు పెదవేగి గురుకుల పాఠశాలకు రావాలన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే వారు 1-1-2002 తర్వాత పుట్టిన వారై ఉండాలని నిర్వాహకులు స్పష్టం చేశారు. మిగిలిన వివరాలకు 9949366162 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

తరలి వచ్చిన గణనాథులు

- విక్రయానికి సిద్ధంగా చవితి వినాయకులు
- రూ.2 వేల నుంచి రూ.30 వేల వరకు పలుకుతున్న విగ్రహం ధర



భీమవరం పాత బస్‌స్టేషన్ వద్ద విక్రయానికి సిద్ధంగా ఉంచిన విగ్రహాలు



క్రేన్ సాయంతో విగ్రహాలను దించుతున్న దృశ్యం



ఇతర ప్రాంతాల నుంచి లారీలో తీసుకువచ్చిన గణనాథులు



విభిన్న రకాల విగ్రహాలు

భీమవరం (ప్రకాశం చౌక్):

వినాయక చవితి సమీపిస్తుండటంతో వ్యాపారులు గణనాథుల విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు. ఈనెల 25న వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వాడవాడలా గణపతి నవరాత్రులను వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం విభిన్న రకాల వినాయకుడి విగ్రహాలను వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు భీమవరానికి తీసుకువచ్చారు. వీటిని పాత బస్టాండ్ సెంటర్‌లో విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సాధారణ సైజు నుంచి భారీ విగ్రహాల వరకు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. పెద్ద విగ్రహాలను క్రెయిన్ సాయంతో కిందకు దించారు. పరిమాణాన్ని బట్టి ఒక్కో విగ్రహం రూ.2 వేల నుంచి రూ.30 వేల వరకు ధర పలుకుతోంది.

చిన వెంకన్న క్షేత్రం.. జన సంద్రం

- ఆలయానికి పోటెత్తిన భక్తులు
- క్షేత్రంలో పెళ్లిళ్ల సందడి



భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్లు

దేవరపల్లి :

ద్వారకా తిరుమల క్షేత్రం.. శనివారం భక్తజన సంద్రంగా మారింది. వరుస సెలవులు రావడంతో పాటు శ్రావణమాస పర్వదినాలను పురస్కరించుకుని వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. భక్తుల రాక తెల్లవారుజాము నుంచి ప్రారంభం కావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ప్రసాదం, టికెట్ కౌంటర్లు, దర్శనం క్యూలైన్లు, కేశఖండన విభాగాలు భక్తులతో నిండిపోయాయి. దర్శనం క్యూలైన్లు పూర్తిగా నిండిపోవడంతో ఆలయ తూర్పు రాజగోపుర ప్రాంతంలో భక్తులు బారులు తీరారు. దాదాపు 25 వేల మందికి పైగా భక్తులు స్వామిని దర్శించినట్టు ఆలయ అధికారులు చెబుతున్నారు. సాయంత్రం వరకు ఆలయంలో రద్దీ కొనసాగింది. దాదాపు 5 వేల మందికి పైగా భక్తులు స్వామివారి ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించినట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. కాలినడక భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించినట్టు చెప్పారు.

అలరించిన కోలాట భజనలు

శ్రీవారి ఆలయ పరిసరాల్లో తిరుమల తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో పలు భజనమండలి సభ్యులు ప్రదర్శించిన కోలాట భజనలు ఆద్యంతం భక్తులను అలరించాయి. ముందుగా భజన మండలి సభ్యులు స్వామి, అమ్మవార్లను దర్శించి పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలోను, శ్రీహరి కళాతోరణ వేదికపైన భక్తిగీతాలను ఆలపిస్తూ, కోలాట భజనలు జరిపారు.

వెంకన్న సాక్షిగా ఒక్కటైన జంటలు

చినవెంకన్న సాక్షిగా.. మూడుముళ్ల బంధంతో పలు జంటలు శనివారం ఒక్కటయ్యాయి. శ్రావణమాసంలో బలమైన ముహూర్తం కావడంతో ఉదయం శ్రీవారి ఆలయ పరిసరాల్లో అధిక సంఖ్యలో వివాహాలు జరిగాయి. దీంతో క్షేత్ర పరిసరాలు పురోహితుల వేదమంత్రోచ్ఛరణలు, పెళ్లిబాజాలతో మార్మోగాయి. శేషాచలం కొండపైన కల్యాణ మండపాలు, ఆలయ తూర్పు రాజగోపుర ప్రాంతం, స్వామివారి కల్యాణ మండప ఆవరణ, అలాగే క్షేత్రంలోని అన్ని ప్రైవేటు కల్యాణ మండపాల్లో పెళ్లిళ్లు జరిగాయి. నూతన వధూవరులు సుముహూర్త సమయంలో ఒక్కటయ్యారు. వివాహానంతరం కొత్త జంటలు, వారి బంధువులు కలసి శ్రీవారిని, అమ్మవార్లను దర్శించి పూజలు నిర్వహించారు. అలాగే శుక్రవారం రాత్రి పెళ్లిళ్లు చేసుకున్న వారు సైతం శనివారం దర్శనానికి రావడంతో ఆలయ పరిసరాలు నూతన వధూవరులతో కళకళలాడాయి.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు భవన్స్ విద్యార్థులు

తాడేపల్లిగూడెం/పెదవేగి రూరల్: కడప జిల్లా ప్రొద్దుటూరులో ఈ నెల 19 నుంచి 21 వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో జిల్లా జట్టుకు పెదతాడేపల్లి భారతీయ విద్యాభవన్స్ విద్యార్థులు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ రాజీవ్‌కుమార్‌శర్మ శనివారం తెలిపారు. లాంగ్‌జంప్ 100 మీటర్ల విభాగంలో పి.సకుల్‌జీ, 100 మీటర్ల షాట్‌పుట్‌లో ఇ.అయ్యప్ప, యు.అపర్ణ, 100 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్‌లో ఎస్.భవ్యదీపిక, 200, 400 మీటర్ల రన్నింగ్‌లో డి.అతిథి, షాట్‌పుట్‌లో టి.ప్రత్యూష, జావలిన్‌త్రోలో కె.అఖిల, 100, 200 మీటర్ల రన్నింగ్‌లో టి.కార్తీక్, లాంగ్‌జంప్, ట్రిపుల్ జంప్‌లో వీజే విక్రమ్, 100, 200 మీటర్ల రన్నింగ్‌లో టి.బాదల్ అర్హత సాధించారన్నారు. అలాగే పెదవేగి సాంఘిక సంక్షేమ కళాశాలలో జూనియర్ ఇంటర్ చదువుతున్న కె.రంజిత్ కుమార్ అండర్ -16 జావలిన్ త్రో, 1000 మీటర్ల విభాగంలో అర్హత సాధించాడు.

ఆ పాత మధురం..

ఇప్పటికీ పనిచేస్తున్న 'అపూర్వ' వస్తువులు
భద్రంగా వినియోగిస్తున్న ఉపాధ్యాయుడు సూర్యకుమార్

ఇంట్లో ఉండే గృహోపకరణాలు, వస్తువులు 10 ఏళ్లు, 20 ఏళ్లు జాగ్రత్తగా వాడటమే చాలా గొప్ప.. అటువంటిది 40 ఏళ్లు, 50 ఏళ్లు, ఆ పైగా వస్తువులు వాడడం చాలా అరుదు. అది కొందరికే సాధ్యం. ఆ కోవకే చెందుతారు గుమ్మూలూరు మెయిన్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్యకుమార్. ఆయన పాలకొల్లు శంభునిపేటలో నివసిస్తున్నారు. ఆయన ఇంట్లోని గోడ గడియారం 1980 నాటిది. ఇప్పటికీ అది ఒక్కసారి కూడా రిపేర్ రాకుండా సమయాన్ని సక్రమంగా చూపిస్తోంది. ఇక వీరింట్లో 1980 నాటి నేషనల్ రేడియో, పానసోనిక్ రేడియో ఉన్నాయి. ఇప్పటికీ అవి సక్రమంగా పనిచేస్తున్నాయి. నేషనల్ రేడియోకు మాత్రం రెండు సార్లు రిపేరు చేయించినట్టు సూర్యకుమార్ చెప్పారు. అలాగే 60 ఏళ్ల కిందటి తాళం కప్పలు ఉన్నాయి. ఇందులో ఒక ఇత్తడి తాళం కప్పపై రూ.7.50, మరో ఇత్తడి తాళంకప్పపై రూ.12.00గా ప్రచురించి ఉంది. ఇంకా 1960 నాటి గాజు చెంబు ఇప్పటికీ కొత్తచెంబులా మెరిసిపోతుండడం విశేషం. 1960 నాటికి చెందిన ఆటోమేటిక్ రిస్ట్ వాచీని సూర్యకుమార్ మామగారు ఆయనకు బహుమతిగా ఇచ్చారు. ఇప్పటికీ సూర్యకుమార్ ఆ వాచీనే వాడటం విశేషం. ఈ వాచీకి కీ ఇవ్వనవసరం లేదని చెప్పారు. 1950లో తయారు చేసిన పింగాణీ ప్లేట్లు, టీ జార్ కూడా ఆయన వద్ద ఉన్నాయి. పాత వస్తువులు పాడవకుండా ఎక్కువ కాలం మన్నేలా జాగ్రత్తగా చూసుకుంటామని, అందుకే ఇంతకాలం ఉన్నాయని సూర్యకుమార్ 'సాక్షి'కి తెలిపారు.

– గుమ్మలూరు (పోడూరు)


1980 నాటి గోడ గడియారం




60 ఏళ్ల నాటి తాళం కప్ప


ఆటోమేటిక్ రిస్ట్ వాచ్
నాటి 'నేషనల్' కంపెనీ రేడియో
ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్యకుమార్
నాటి పింగాణీ ప్లేట్లు, జార్

ఒకే స్కూల్‌లో 35 మంది


భీమడోలు మానసలో ఎడమ చేతి వాటం గల విద్యార్థులు

భీమడోలు : సాధారణంగా ఎడమ చేతి వాటం వారి మెదడులోని కుడివైపు భాగం, కుడి చేతి వాటం వారి మెదడులోని ఎడమ భాగం చురుగ్గా పని చేస్తుంది. జన్యు మార్పుల వల్ల ఎడమ చేతి వాటాన్ని ప్రదర్శించేవారిలో మల్టీ టాస్క్ ప్రతిభ ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. సాధారణంగా ఎడమ చేతివాటం వారంటే సమాజంలో కొద్ది చిన్న చూపు. వీరు కుడి చేతి పనులు చేసే తరుణంలో పలు ఆటంకాలు ఎదుర్కొంటారు. అయితే అనేక ప్రయోజనాలున్నాయని నిపుణులుంటున్నారు. భీమవరం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వంద మందికి పైగా విద్యార్థులు ఎడమ చేతితో రాస్తారు. భీమడోలులోని మానస ఇంగ్లిషు మీడియం పాఠశాలలోని 35 మంది వరకు ఎడమ చేతితోనే రాస్తుండడం విశేషం. వీరంతా తమ పలకలపై, నల్లబోర్డులపై ఎడమ చేతితోనే రాస్తారు. చిత్రలేఖనంలో అద్భుత ప్రతిభ చూపుతున్నారు. ఇదీ ఇలా ఉండగా అరుదుగా మరికొందరు ఎడమ, కుడి చేతి వాటాలతో చదువులో రాణిస్తున్నారని ప్రిన్సిపాల్ యలమర్తి రవీంద్రకుమార్ తెలిపారు.

త్రోబాల్‌లో ముందంజ

నిడదవోలు : మండలంలో పెండ్యాల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు వల్లూరి మీనా సుప్రియ, వాకా గణేష్ ఎడమ చేతి వాటంతోనే త్రోబాల్ క్రీడలో రాణిస్తున్నారు. ఎడమచేతితో విసిరిన త్రోబాల్ చాలా వేగంగా లక్ష్యాన్ని చేరుకుంటుందని వారు చెప్తున్నారు. కుడి చేతికన్నా ఎడమ చేతిలోనే బలం ఉంటుందని, చిన్నప్పటి నుంచి అన్ని పనులు ఎడమ చేతితోనే చేస్తున్నామని చెప్పారు. త్రోబాల్ క్రీడతో పాటు చిత్రలేఖనంలోనూ వీరు ప్రావీణ్యత సాధించారు. గత ఏడాది కర్ణాటకలో జరిగిన జాతీయస్థాయి త్రోబాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఏపీ తరపున వీరిద్దరు పాల్గొన్నారు. సుప్రియ నేషనల్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలలో రన్నర్‌గా నిలిచింది.


త్రో బాల్ విసురుతున్న వల్లూరి మీనా సుప్రియ


త్రో బాల్ విసురుతున్న వాకా గణేష్

చేతి రాత ఎంతో బాగుంటుంది



చిన్నప్పటి నుంచి ఎడమ చేతి వాటంతోనే పనులు చేసుకుంటున్నాను. నోట్స్, బోర్డుపై రాయడం వంటి పనులు కూడా ఎడమ చేతివాటమే. కుడి చేతి రాతకన్నా ఎడమ చేతి రాత ఎంతో అందంగా ఉంటుంది.

– కొచ్చర్ల జయలక్ష్మి, తెలుగు పండిట్, ఎన్టీఆర్ మునిసిపల్ హైస్కూల్, నిడదవోలు,

లెఫ్ట్ ఆల్వేస్ రైట్

ప్రముఖ తత్త్వవేత్త అరిస్టాటిల్, చంద్రుడిపై మొట్టమొదట కాలుమోపిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, మోనాలిసా సృష్టికర్త లియోనార్డ్ డావిన్సీ, అమెరికా మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా, ఇండియాలో ప్రధాని నరేంద్రమోదీ, వ్యాపార వేత్తలు రతన్‌టాటా ఇలా చెప్పకుంటూ పోతే ఎడమచేతి వాటం ప్రముఖుల జాబితా చాంతాడంత. కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అన్న రీతిలో జనాభాలో 10 శాతం మంది వీరే. వీరంతా కళా, క్రీడా, సంగీత రంగాల్లో రాణిస్తూ లెఫ్ట్.. బట్ ఆల్వేస్ రైట్ అనిపించుకుంటున్నారు. మన జిల్లాలోనూ అనేక మంది 'అదెంత పని.. ఎడమచేత్తో చేసేస్తాం' అనే వారున్నారు. ఆదివారం ప్రపంచ ఎడమచేతి వాటం వ్యక్తుల దినోత్సవం సందర్భంగా ఈ ప్రత్యేక కథనం




- ఎడమ చేతివాటం జాబితాలో ఎందరో ప్రముఖులు
- జనాభాలో 10 శాతం మంది వీరే
- కళా, క్రీడా, సంగీత రంగాల్లో అద్భుత రాణింపు
- నేడు ఎడమ చేతి వాటం వ్యక్తుల దినోత్సవం


జంగారెడ్డిగూడెం ప్రతిభా పాఠశాలలో ఎడమ చేతి వాటం విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

ఎడమచేతివాటం విద్యార్థులకు పోటీ

జంగారెడ్డిగూడెం : స్థానిక ప్రతిభ పాఠశాలలో శనివారం లెఫ్ట్‌హ్యాండర్స్ డే నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కాసర లక్ష్మీ సరోజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎడమ చేతివాటం పిల్లలు పాల్గొని తమ ప్రతిభా పాటవాలు చూపినట్టు అకడమిక్ డైరెక్టర్ సుభాష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించినట్టు తెలియజేశారు. ఎడమచేతివాటం కలిగిన వారు సాధారణంగా చాలా తెలివితేటలు కలిగి ఉంటారని, గొప్పవారిలో చాలా మంది ఎడమ చేతివాటం కలిగిన వారే అని సరోజారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, సింధూషారెడ్డి, సంగీతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సహ ఉద్యోగుల్లో ప్రత్యేక గుర్తింపు

సహ ఉద్యోగుల్లో నాకు ప్రత్యేక గుర్తింపు కల్పించింది ఎడమ చేత వాటం. రికార్డు వర్క్ ఎడమచేత్తో అంత వేగంగా ఎలా రాయగలుగుతున్నావని ఫ్రెండ్స్ ఆశ్చర్యంగా అడుగుతారు. కాలిక్యులేటర్‌ను కూడా ఎడమ చేత్తోటే వాడతాను. ఇవ వంట పని భోజన వడ్డన, పిల్లలకు జడలు వేయడం ఎడమ చేతివాటమే అప్పుడప్పుడు కుటుంబ సభ్యులు సరదాగా ఆటపట్టిస్తుంటారు.

–మద్దూరి సునీత, సీనియర్ అసిస్టెంట్, పీహెచ్‌సీ, కానూరు



కంప్యూటర్ మౌస్‌తో కొంత ఇబ్బందే

కంప్యూటర్ మౌస్ కదపడానికి కుడి చేయి వాడక తప్పదు. కొంచెం అసౌకర్యంగా చేయి నొప్పిగా కూడా ఉంటుంది. ప్రతి చిన్న పనికి ఎడమ చేతివాటం, వంట కూడా ఎడమ చేత్తోటే చేస్తాను. రికార్డు వర్క్ కూడా ఎడమ చేతి వాటమే. దివ్యాంగురాలనైనా నాకు ఎడమ చేతి వాటం ఎంతో సౌకర్యంగా కూడా ఉంటుంది.

– పి.రత్నకుమారి, మెప్మా కాంట్రాక్ట్ ఉద్యోగి, భీమవరం మున్సిపాలిటీ

చిన్నప్పటి నుంచి అలవాటు



చిన్నప్పటి నుంచి ఎడమ చేతితో రాయడం, పనులు చేయడం అలవాటు. వంటపని, ముగ్గులు వేయడం, ఇలా ప్రతి పనికి ఎడమ చేతి వాటమే అలవాటు. ఏవిధమైన ఇబ్బంది అనిపించదు. చిన్నప్పుడు స్కూల్లో ఎడమచేత్తో చకచకా రాస్తుంటే మిత్రులు ఆశ్చర్యంగా చూసేవారు.

– పాలవెల్లి మంగ, మునిసిపల్ కౌన్సిలర్, భీమవరం

కష్టమైన పనిసైతం..

ఆచంట : వడ్రంగి పనిచేసే ఇతని పేరు చెల్లా సుభాకర్. ఆచంట మండలం కొడమంచిలి గ్రామం. పదో తరగతి వరకూ చదువుకున్న ఇతనిది ఎడమచేతి వాటం. వడ్రంగి పనులన్నీ ఎడమ చేతితోనే చేస్తుంటాడు. ఇంట్లో ఎవరూ ఎడమచేతిని వినియోగించే అలవాటు లేకపోయినా తనకు మాత్రం చిన్నప్పటి నుంచే ఎడమచేతితోనే రాయడం, పనులు చేయడం అలవాటైంది. చదువుకునే రోజుల్లో ఎడమచేతితో అక్షరాలు గుండ్రంగా రాసేవాడినని తెలిపాడు. వడ్రంగి పనులు ఎడమచేతితో చేసినా ఏమాత్రం ఇబ్బంది, అలుపుగాని ఉండదని చెప్పాడు.


ఎడమచేతితో యంత్రం వినియోగించి కర్రను కోస్తున్న సుభాకర్

గుడ్డు.. వెరీ బ్యాడ్

- అంగన్‌వాడీ కేంద్రాలకు కుళ్లిన గుడ్ల సరఫరా
- పథకం అమలులో అధికారుల అలక్ష్యం
- ఆరోగ్య సమస్యలపై లబ్ధిదారుల ఆందోళన


గుడ్డు ఉడక పెట్టగానే ఇలా..

నిడమర్రు :

ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంగా కోడి గుడ్లు అందిస్తోంది. అయితే ఈ పౌష్టికాహారం నాణ్యత విషయంలో అనేక లోపాలు ఉన్నట్టు తేలింది. నిడమర్రు మండలంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన గుడ్లు పలు చోట్ల కుళ్లిపోయినట్టు లబ్ధిదారులు గుర్తించారు. అంగన్‌వాడీ నిర్వాహకులు ఏమాత్రం పట్టించుకోకుండా ఈ కుళ్లిన గుడ్లనే లబ్ధిదారులకు అందజేయడం విశేషం.

జిల్లావ్యాప్తంగా..

జిల్లాలో 18,213 మంది గర్భిణులు, 14,681 మంది బాలింతలు, 3 సంవత్సరాల్లోపు చిన్నారులు 80 వేల మంది, 3 నుంచి 5 సంవత్సరాల్లోపు చిన్నారులు 90 వేలు ఉన్నారు. వీరిలో గర్భిణులు, బాలింతలకు, 3 ఏళ్లలోపు చిన్నారులకు ఆదివారం మినహా మిగిలిన 6 రోజులకు 6 కోడిగుడ్లు పౌష్టికాహారంగా అందిస్తున్నారు. 3 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు వారానికి 2 కోడి గుడ్లు చొప్పున ఇస్తున్నారు. అయితే ఎక్కువ శాతం కోడి గుడ్లు పాడైనవే వస్తుండటంతో చిన్నారుల తల్లిదండ్రులు వాటిని తీసుకునేందుకు ఆసక్తి చూపడంలేదు. శుక్రవారం స్థానిక పెద హరిజన పేట చిన్నారులకు 11 రోజులకు సరిపడా కోడిగుడ్లు ఒకే సారి ఇచ్చారు. వాటిని వారు ఉడకబెట్టగా అన్ని కోడిగుడ్లు పాడై దుర్వాసన వెదజల్లడంతో మురుగు కాలువలో పడేసినట్టు మద్ది లక్ష్మి తెలిపారు. అనేకసార్లు పాడైన గుడ్లనే ఇస్తున్నారని లబ్ధిదారులు చెప్పారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు శూన్యం

కోడిగుడ్లు నాణ్యంగా ఉండేలా నెలలో మూడు రంగుల ముద్రగల గుడ్లు పంపిణీ చేస్తున్నారు. అయినా కుళ్లిపోతున్నాయంటే వాటి నిల్వ, నాణ్యతపై అధికారుల్లో అలక్ష్యం ఉందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అలాగే పాడైన గుడ్లు పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్‌పై జిల్లా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో తీరు మారడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కుళ్లిన గుడ్ల స్థానంలో మంచి గుడ్లు వారం మొత్తం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బిల్లులు నిలుపుదల చేస్తాం



క్లస్టర్ సూపర్‌వైజర్‌ను పంపించి పాడైన కోడిగుడ్లను పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు నిలుపుదల చేస్తాం. తిరిగి ఈ విషయం పునరావృతం కాకుండా కాంట్రాక్టర్‌ను హెచ్చరించి చర్యలు తీసుకుంటాం.

– కేపీవీఎల్ పద్మావతి, సీడీపీవో, గణపవరం


పెదనిండ్రకొలనులో పంపిణీ చేసిన కోడిగుడ్డు కుళ్లిపోయిందని చూపుతున్న మద్ది లక్ష్మి

ఉండి హైస్కూల్‌కు నిండు నూరేళ్లు



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిండు నూరేళ్లు నిండాయి. పాఠశాల ఏర్పాటు చేసి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఏకమై శత వసంతాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1917వ సంవత్సరంలో ప్రస్తుత కేంద్ర విమానయాన శాఖ మంత్రి అశోకగజపతిరాజు తండ్రి పీవీజే రాజు చేతులమీదుగా ప్రారంభమైన ఈ పాఠశాలలో 1918లో మొదటి అడ్మిషన్‌తో తరగతులు ప్రారంభం అయ్యాయి. ఎనిమిదెకరాల స్థలంలో స్థాపితమైన ఈ పాఠశాలలో ప్రస్తుతం 715 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారు. 31 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అత్యాధునిక వసతులు, 3 ఎకరాల ఆటస్థలంతో మండలంలోనే ఈ పాఠశాలకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. అమెరికాలో ప్రొఫెసర్‌గా స్థిరపడిన జీవీఎస్ రాజు, ప్రముఖ పారిశ్రామిక వేత్త సిరీస్ సుబ్బరాజు, దివంగత మాజీ మంత్రి కలిదిండి రామచంద్రరాజు(అబ్బాయి రాజు), మాజీ ఎమ్మెల్యే దండుబోయిన పేరయ్య, ఎస్‌వీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ పి.సంజీవరావు తదితర ప్రముఖులు ఈ పాఠశాలలో చదువుకున్నవారేనని హెచ్‌ఎం ఎం.శివరామరాజు చెప్పారు. *– ఉండి*